నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 27-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 184 | పేజీలు: 4 | వెల: రూ.1/-

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డిని యశోద హాస్పిటల్‌లో పరామర్శించిన జగదీష్ రెడ్డి

➢ మిగతా 2వ పేజీలో..

తండ్రికి తల కొరివి పెట్టిన కుమార్తె

- పేదోడి అంత్యక్రియలను
- దగ్గరుండి జరిపించిన సామాజిక కార్యకర్త గ్రంథం సైదులు

➢ మిగతా 2వ పేజీలో..

కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

మొత్తం 40మందితో ప్రచార సారథుల జాబితా

న్యూఢిల్లీ,ఆగస్ట్26(నిజం చెపుతాం న్యూస్)

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారంనాడు విడుదల చేసిన బీజేపీ తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉంటారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్య దర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

కేంద్ర వక్ఫ్ సవరణను వ్యతిరేకించిన తెలంగాణ వక్ఫ్

హైదరాబాద్,ఆగస్ట్26 నిజం చెపుతాం న్యూస్)

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ సర్కారు తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ వక్ఫ్ బోర్డు వ్యతిరేకించింది. ప్రతిపాదిత బిల్లు వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా ఉందని బోర్డు పేర్కొంది. రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశమైంది. సమావేశంలో ఎంపీ, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీతో పాటు బోర్డు సభ్యుల పాల్గొన్నారు. చట్ట సవరణ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వర్కింగ్ కమిటీని కలిసి బోర్డు అభిప్రాయం తెలపాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే, బీజేపీయేతర రాష్ట్రాలకు చెందిన బోర్డుల చైర్మన్లు, సీఈవోలతో సమావేశం కావాలని నిర్ణయించామని ఒవైసీ పేర్కొంది.

నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- త్వరలోనే మరో 35వేల ఉద్యోగాల భర్తీ
- విద్యార్థుల వల్లనే తెలంగాణ పోరాటం
- నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం
- త్వరలోనే యూనివర్సిటీల్లో వసిల నియామకం
- తెలంగాణ అభివృద్ధే మా లక్ష్యం అన్న సిఎం
- సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ
- సచివాయంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్26((నిజం చెపుతాం న్యూస్)

నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నా మని ఆయన ప్రకటించారు. సరైన సమయం లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు..ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్థులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులు గా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రెటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈపథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరు ద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు.

సివిల్స్ మెయిన్స్ అభ్యర్థులకు లక్ష సాయం

- **మొత్తం 135మంది అభ్యర్థుల ఎంపిక**
- **113 మంది పురులు.. 22 మంది మహిళా అభ్యర్థులు**

హైదరాబాద్,ఆగస్ట్26((నిజం చెపుతాం న్యూస్)

సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద రూ.1 లక్ష ఇస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అందులో భాగంగా సోమవారం నాడు హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సివిల్స్ ప్రిలిమ్స్ క్వాల్గి÷ అయిన వారికి చెక్కులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించిన తెలంగాణ అభ్యర్థులకు రూ.1 లక్ష రూపాయల చెక్కుల్ని అందజేశారు. మొత్తం 135 మంది సివిల్స్ అభ్యర్థులకు సీఎం రేవంత్ చెక్కులు అందజేశారు. ఇందులో 113 మంది పురుష అభ్యర్థులు కాగా, 22 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. జనరల్ 21 అభ్యర్థులు, ఓబీసీలు 62 మంది, ఎస్సీలు 19, ఎస్టీలు 33 మంది అభ్యర్థులు సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించారు. వారికి రాజీవ్ గాంధీ అభయహస్తం పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఎంపీ రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, సింగరేణి సీఎండీ బలరాం, ఇతర అధికారులు హాజరయ్యారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 14 మంది అభ్యర్థులకు, వరంగల్ అర్బన్ నుంచి 12 మందికి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి 11 మంది, నల్గొండ నుంచి 10 మంది, ఖమ్మంలో 9, కరీంనగర్ నుంచి 8 మంది సివిల్స్ ప్రిలిమ్స్ క్వాల్గి÷ అయ్యారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాళపల్లి, జోగులాంబ గద్వాల, మెదక్, నారాయణపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల నుంచి ఒక్కొక్కరు సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. చాలా జిల్లాల్లో జనరల్ అభ్యర్థులు ఒక్కరు కూడా మెయిన్స్ కు క్వాల్గి÷ కాలేదు. సగం జిల్లాల్లో జనరల్ అభ్యర్థులు ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ కు అర్హత సాధించలేకపోయారు.

ఎపిలో మంకీపాక్స్ కలకలం

దుబాయ్‌నుంచి వచ్చిన చిన్నారికి లక్షణాలు

విజయవాడ,ఆగస్ట్26 (నిజం చెపుతాం న్యూస్)

ప్రపంచవ్యాప్తంగా హడలెత్తిస్తున్న మంకీపాక్స్ ఏపీలోనూ కలకలం రేపింది. దుబాయ్ నుంచి విజయవాడకు వచ్చిన ఓ చిన్నారికి మంకీపాక్స్ లక్షణాలు ఉన్నట్లు వార్తలు రావడంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందుకోసం విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు పడకలతో ఓ వార్డును సిద్ధం చేసింది. అందులో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచింది.సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో ఈ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. అన్ని రకాల ఇంజక్షన్లను అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు. ఇప్పటికే భారత ప్రభుత్వం దీనిపై అప్రమత్తమైంది. ఇదిలావుంటే డబ్ల్యూహెచ్‌వో?హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. అన్ని రాష్ట్రాల్లోనూ టెస్టింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. అన్ని విమానాశ్రయాలను అప్రమత్తం చేసి విదేశాల నుంచి వచ్చేవారికి వైద్య పరీక్షలు చేయాలని తెలిపింది. ఇటు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. హైదరాబాద్‌లోని గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. గాంధీ ఆస్పత్రిలో ఇందుకోసం ప్రస్తుతం 20 పడకలు కేటాయించారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. తాము పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉన్నట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు.

➢ మిగతా 2వ పేజీలో..

కవిత బెయిల్‌పై నేడు సుప్రీంలో విచారణ

హైదరాబాద్,ఆగస్ట్26((నిజం చెపుతాం న్యూస్)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన కవిత.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఆమె ఇటీవలే తీవ్ర అస్వస్థతకు గురికాగా, ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మార్చి 15వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది.కవిత మార్చిలో జైలుకు వెళ్లగా.. జూలై 16న తొలిసారి అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి కావేరి బవేజా దృష్టికి తీసుకెళ్లారు. కవిత విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే ఆమెకు వైద్యం అందిస్తున్నారు. మళ్లీ ఆగస్టు 22న కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఢిల్లీ ఎయిమ్స్‌కు కవితను తరలించి.. ఆమె భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి జైలుకు తరలించారు. ఆమె సుమారు ఐదున్నర నెలల నుంచి జైలులోనే ఉన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఆమె సుమారు 11 కేజీల బరువు తగ్గారు.

➢ 8

16ఏండ్లు... 34సార్లు...

➢ మిగతా 3వ పేజీలో..

రామోజీ ఫిలిం సిటీలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే

అవార్డు అందుకున్న సంస్థాన్ నారాయణపురం ఫోటోగ్రాఫర్ మాధగోని వెంకటేష్ గౌడ్

➢ మిగతా 6వ పేజీలో..

శ్రీ కృష్ణుని జీవితం మానవాళికి గొప్ప సందేశం

విద్యానగర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సూర్యాపేట ఆగస్టు 26 నిజం చెపుతాం న్యూస్

ముఖ్య అతిథిగా పాల్గొన్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు

చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొన్న చిన్నారులు

శ్రీ కృష్ణుని జన్మదినం కృష్ణాష్టమి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు విద్యానగర్ నందు గల గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉట్టి కొట్టారు. పరుగుపందెంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ లు మాట్లాడుతూ శ్రీ కృష్ణుని జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, అత్యంత ఆనందోత్సాహాలతో విదేశాలలో, దేశవ్యాప్తంగా క్రష్ణాష్టమి వేడుకలను జరుపుకుంటారని అన్నారు. శ్రీ కృష్ణుని బాల్యమంతా స్నేహితుల మధ్య బృందావనంలో ఆటపాటలతో గడిపాడరని, శ్రీ కృష్ణుడు భోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు బహుమతులను అందించి ఆశీర్వదించి, స్వీట్లు, బిస్కట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ మల్లీశ్వరి, ఉమామహేశ్వరి, సంధ్య, నవనీత, జ్యోతి, దివ్య, మ్రధుల, పద్మ, కుక్కడపు భిక్షం, సందీప్, ఇస్మాయిల్, అనిల్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షునిగా జి ఇమ్మానుయేల్

పెన్ పహాడ్, ఆగష్టు26 నిజం చెపుతాం:

మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నికను జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అధ్యక్షతన సోమవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల పరిధిలోని అనంతరం గ్రామంలో గల క్రీస్తు ప్రేమ మందిరంలో పెన్ పహాడ్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన జి. ఇమ్మానుయేలు, జి. రవి నాయక్ లు మాట్లాడుతూ, మండలంలోని క్రైస్తవులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను అందజేయడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. . నూతనంగా ఎన్నికైన మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులుగా ఎన్. జీవరత్నం, డి. గోపాల్ నాయక్, చీఫ్ అడ్వైజర్ గా పేరాల రాజరత్నం, గౌరవ సలహాదారులు జె జె సామ్యూల్ సన్, డి. బోయాజ్ నాయక్, ఎల్. లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి. శ్యామ్ దయాకర్, ఉపాధ్యక్షులు కిన్నెర ఇమ్మానుయేలు, సహాయ కార్యదర్శి డి. రవీందర్ నాయక్. కోశాధికారి

అమెరికాలో సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) పాతర్లపాడు గ్రామవాసి మృతి:-

సూర్యాపేట్ జిల్లా ఆగస్టు 26 నిజం చెపుతాం న్యూస్

ఎన్ హెచ్ మీడియా న్యూస్,

సూర్యాపేట జిల్లా ఎస్ ఆత్మకూరు పాతర్లపాడు వాసి అమెరికాలో స్విమ్మింగ్ పూల్ లో పడి మృతి చెందాడని తెలిసింది. వివరాల్లోకి వెళ్ళగా పాతర్లపాడు నివాసి అయిన తప్సీ నాగయ్య కు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కాగా రెండో కుమారుడు తప్సి ప్రవీణ్ కుమార్ స్వశక్తితో ఉన్నత చదువులు చదువుకొని హైదరాబాదులో భాష్యం పాఠశాలలొ, ఆస్ట్రేలియాలోను, ఉపాధ్యాయుడుగా పనిచేసిన అనుభవంతో అమెరికాకు వెళ్లి ప్రైవేట్ ఉపాధ్యాయునిగా రాణిస్తూ, ఇంట్లో పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రతి దినం తల్లిదండ్రులతో ఫోన్లో సంభాషణ చేసేవాడు. అనుకోకుండా గత శనివారం స్విమ్మింగ్ పూల్ లో పడి చనిపోయినట్టుగా అతని భార్య ప్రవీణ్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి తెలియపరచినట్టుగా ప్రవీణ్ తల్లిదండ్రులు తెలియజేశారు. ప్రమాదం ఎలా జరిగిందనేది పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదు వాళ్ల తల్లిదండ్రుల ఆందోళన బాధ వర్ణనాతీతంగా ఉంది. పెద్ద దేశంలో జీవనం సాగిస్తున్న తన కొడుకు వృద్ధాప్యంలో వాళ్లకు తోడుగా ఉంటాడని ఆశిస్తున్న సమయంలో తల్లిదండ్రుల ఆశ నిరాశగా మిగిలింది, తన కొడుకు ప్రేమ వివాహం చేసుకున్నప్పుడు చూసామని సుమారు అయిదు సంవత్సరాలు అవుతుంది. కనీసం మృతదేహ రుపంలో తన కొడుకుని చూసుకుంటామో లేదో అని చెప్పి తల్లిదండ్రులు బాధ చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నది.ప్రవీణ్ మృతదేహాన్ని ఎలాగైనా సరే గవర్నమెంట్ ఇన్వాల్వ్మెంట్ అయి ఇండియాకు రప్పించి వారికి కడచూపైనా చూసేలా చేయాలని వాళ్ళు చేతులు జోడించి నమస్కరిస్తున్నారు. అమెరికాలో అంటా%శీ%ట్లా ప్రాంతంలో ఐదు సంవత్సరాలుగా ప్రైవేటు ఉపాధ్యాయులుగా పని చేస్తూ మృత్యువాతకు లోనయ్యాడు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగా లేనందున వాళ్ళ అబ్బాయి పార్థివదేహాన్ని ఎలాగైనా మృతదేహాన్ని ఇండియాకు రప్పించాలని వాళ్ళ తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఇలాంటి బాధాకరమైన సంఘటనలు ఏ తల్లిదండ్రులకు ఎదురు కావద్దని చెప్పి పలువురు చెప్పుకుంటున్నారు.

శ్రీకృష్ణుని జీవితం.. మానవాళికి ఆదర్శం..

బిఆర్ఎస్ జిల్లా నాయకునికి సాయిల్ గౌడ్

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 26 నిజం చెపుతాం

శ్రీకృష్ణుని జీవితం మానవాళికి ఆదర్శమని బి ఆరే జిల్లా నాయకులు తునికి సాయిల్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చిన్నారులు శ్రీకృష్ణ వేష ధారణతో ఆటలాడుతూ పాటలు పాడుతూ మైమరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పండుగకు ఒక చరిత్ర ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవాళి మనుగడ కోసం నీతి నిజాయితీ, ధైర్యం ,పట్టుదల , మానవత్వం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డిని యశోద హాస్పిటల్‌లో పరామర్శించిన జగదీష్ రెడ్డి

నల్లగొండ జిల్లా ఆగస్ట్ 26 నిజం చెపుతాం న్యూస్. అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డిని ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులతో కలిసి జగదీష్ రెడ్డి పరామర్శించారు,ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని వారిని తెలిపారు

ఆపదలో ఉన్న వారికి మానవత్వ దృక్పథంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి.

నేరేడు చర్ల 26(నిజం చెపుతాం న్యూస్):

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జానలదిన్న గ్రామస్తులు ఎల్ తిరుపతమ్మ వెంకటేశం వృద్ధ దంపతులు కొంత కాలంగా వృద్ధాప్యంతో కూడిన అనారోగ్యం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఇంట్లో గడవని పరిస్థితిని గమనించిన స్థానిక యువకుడు తక్కెళ్ళ నాగార్జున లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో తక్షణ సహాయంగా బియ్యం నిత్యవసర కిరాణం కూరగాయలు ఖర్చులకు నగదు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేదవారికి ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తుందని సేవా కార్యక్రమాలలో ముందుంటుందని తెలిపారు లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ ఇల్లు కూడా సరిగా లేని వృద్ధ దంపతులు అనారోగ్యంతో బాధపడుతున్న దీనస్థితికి స్పందించిన తక్కెళ్ళ నాగార్జునను అభినందించారు ఆపదలో ఉన్న వాళ్ళకు మానవతా దృక్పథంతో స్పందించి లయన్స్ క్లబ్ ద్వారా సహాయం అందించాలని కోరారు కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు గంట రంగారెడ్డి చిలక రాజు శ్రీను కొమ్ము సైదులు కర్రీ సతీష్ రెడ్డి గ్రామస్తులు గుండెబోయిన భాస్కర్ కమలమ్మ లక్ష్మి సోమయ్య కాశయ్య పున్నమ్మ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు లాకావత్ యాదగిరి కుటుంబాన్ని పరామర్శ

కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం పంపిణి చేసిన ఎమ్మెల్యే

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 26 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం సూర్య నాయక్ తండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లకావత్ యాదగిరి వారి తల్లి అయిన లకావత్ అచ్చమ్మ మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి పరామర్శించి వారికి 5000 రూపాయలు హార్దిక సహాయం అంధిచిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆయన వెంట డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ ఓరుగంటి సత్యనారాయణ హేమ్లా నాయక్ ఆకారపు ఎల్లయ్య మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరమే టీజీయుఎస్ లక్ష్యం

టి జి యు ఎస్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

సూర్యాపేట ఆగస్టు 26 నిజం చెపుతాం న్యూస్

పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో కొందరు గిరిజన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అన్యాయం జరిగిన మాట వాస్తవమేనని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘంతో పాటు ఇతర ఉపాధ్యాయ సంఘాలు కలసి కట్టుగా పని చేస్తాయని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నాయక్, టీపీఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్రెడ్డి, టీజేఏసి చైర్మన్ మహిపాల్ రెడ్డిలు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో టీజీయుఎస్ ఆధ్వర్యంలో వివిధ కేటగిరిల్లో పదోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మానోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 2005లో స్థాపించబడిన గిరిజన ఉపాధ్యాయ సంఘం 20 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు చేపట్టడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగుల్లో ఆనందం నెలకొందన్నారు. విద్యాసంస్థల్లో నెలకొన్ని ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ఉపాధ్యాయుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జీఓ2ను రద్దు చేయించి జిఓ 5ను పునరుద్దరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 30 ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాడిన టీజేఏసి బలమైన పోరాటం నిర్వహిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా పదోన్నతులు, బదిలీలు అయ్యాయి కాబట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. అనంతరం పదోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీయుఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీలాల్ నాయక్, పద్మశ్రీ గ్రహీత కేతావత్ సోమ్లనాయక్, రాష్ట్ర కార్యదర్శి బానోతు మోతీలాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు జగ్గునాయక్, గుగులోతు మోతీలాల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ వస్రాంనాయక్, ఎంఈఓలు బాలునాయక్, సైదానాయక్, చంద్రునాయక్ టీజీయుఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామ్నాయక్, భగ్గులాల్నాయక్తో పాటు గిరిజన ఉపాధ్యాయులు పెత్త ఎత్తున పాల్గొన్నారు.

చిన్నారి వర్షిణి,,రాధిక వేషంలో కనువిందు

అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మష్ణమి వేడుకలు

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 26 నిజం చేప్పుత%శీ:

% శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా సూర్యాపేట జయ బ్లాసమ్స్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధిక, గోపికల వేషధారణలో అలంకరించారు. ఈ క్రమంలోనే బొల్లికొండ వీరస్వామి,మాధవి తనయ చిన్నారి,,వర్షిణి రాధిక వేషంలో అందరిని అలరించింది. చేతిలో కుండ పట్టుకొని అచ్చం రాధికలానే తయారయ్యింది. ఇది చూసిన జయ స్కూల్ టీచర్స్, పిల్లలు అచ్చం రాధికలానే వుందని ప్రసంశించారు.ప్రతి సంవత్సరం శ్రావణ మాసం కృష్ణ పక్షంలోని ఎనిమిదవ తిథి నాడు రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు దేవకీ మాత అష్టమ గర్భాన జన్మించాడు.కాబట్టి ఈ రోజున మనం శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకుంటూ ఉంటాం. ఈ వేడుకల కోసం ఆలయాలన్నీ అందంగా ముస్తాబయ్యాయి. విద్యుద్దీప కాంతుల నడుమ మెరుస్తున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి అనగానే మనకు గుర్తొచ్చేవి కన్నయ్య జన్మించిన మధుర, బృందావనం. అయితే దక్షిణాదిలోనూ జన్మాష్టమి వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.

జిల్లా కేంద్రంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు...



సూర్యాపేట ఆగస్టు 26 నిజం చెపుతాం న్యూస్

హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదో అవతారం శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తల్లి తండ్రులు తమ చిన్నారి బాలబాలికలు గోపికలుగా చిన్న కృష్ణుడుగా వేశా దారణలో దర్శనమిచ్చి కనువిందు చేశారు. పిల్లల సంప్ర దాయ వేషదరణను పలువురు అభినందించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పిల్లలు నైతిక విలువలతో సమాజంలో రాణించాలని కొనియాడారు. పురాణాలలోని సంప్రదా యం, పండుగ రీతులు నేటి సమాజానికి ఆదర్శప్రాయం అవ్వాలని పేర్కొన్నారు. చిన్ని కృష్ణుని లీలామృతాలు పసిపిల్లల హృదయాలలో చెరగని ముద్ర వేయాలని కోరారు.

తండ్రికి తల కొరివి పెట్టిన కుమార్తె

- పేదోడి అంత్యక్రియలను
- దగ్గరుండి జరిపించిన సామాజిక కార్యకర్త గ్రంథం సైదులు

కోదాడ, ఆగస్టు 26 (నిజం చెపుతాం)

మునగాల మండలం బరకత్ గూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుంజ ఎల్లయ్య అలియాస్ వడ్డెర ఎల్లయ్య అంత్యక్రియలు సోమవారం జరిగాయి. అతనికి కుమారుడు లేకపోవడంతో ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారిలో పెద్ద కూతురైన నాగమ్మ తండ్రికి తలకొరివి పెట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త గంధం సైదులు మాజీ వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాస్ రెడ్డి సాలె రవి గోట్టిపర్తి ప్రసాద్, బొల్లం ధనమూర్తి, గుంజా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

షాది ఖానా చైర్మన్ ఏజాస్ ను సన్మానించిన మైనార్టీ సంఘం అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 26(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని మైనార్టీ షాదిఖానకు నూతన చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొహమ్మద్ ఎజాస్ మరియు డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ మాజీద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ మైనార్టీ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో నూతన చైర్మన్ కు, డైరెక్టర్ కు శాలువతో సత్కరించి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సంఘం అధ్యక్షుడు షానూర్ మాట్లాడుతూ...మైనారిటీ,బడుగు బలహీన వర్గాల, ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు షాది ఖానాను అన్ని మౌలిక వసతులు కల్పించి,అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటి సంఘం నాయకులు మొహమ్మద్ జలీల్,ఆజాం,హనీఫ్, ఆరిఫ్,ఏజాజ్, సిద్దిక్, పాషా, ఇబ్రహీం,నదీమ్,ఇమ్రాన్,బియబాని,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత... నమిల మహేందర్ గౌడ్..

ప్యారాచూట్ నాయకుడు కల్లూరి

రాజాపేట,ఆగస్టు26(నిజం చెపుతాం)

రాజపేట మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ. ఆదివారం మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, కల్లూరు రామచంద్రారెడ్డి మాట్లాడిన మాటలను చూస్తుంటే నిజంగా దొంగ దొంగే అన్నచందనంగా ఉందని 10 సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని వాళ్లు ఈరోజు కల్లబొల్లి మాటలతో మల్లొకసారి ఆలేరు ప్రజలను ఆగమాగం చేయాలని చూస్తున్నారని,తపస్ పల్లి నుండి దుబ్బాక కొండపాక కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు 15 మీటర్లు లోతుతో 50 కిలోమీటర్ల దూరం నీళ్లు తరలించుక పోతుంటే అప్పుడు మాట్లాడితే బాగుండేది కదా అని అన్నారు. పార్టీలు మారే కల్లూరి రామచంద్రారెడ్డి ఎన్నికల ముందు ప్యారాచూట్ లాగా వచ్చే నువ్వు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నీకు తెలుస కాంగ్రెస్ పార్టీ పేద బడు బలహీన వర్గాలకు కులాలకు మతాలకు అతీతంగా పార్టీ సిద్ధాంతాలు పేదల కొరకు పరితపించే పార్టీ నీవు నేర్చుకో మాకు నీతులు చెప్పవలసిన అవసరం లేదు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఎనిమిది నెలలోనే చేసి చూపించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ,తెలంగాణ కొరకు మంత్రి పదవిని వదిలిపెట్టిన తెలంగాణ ముద్దుబిడ్డ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గం అన్ని రంగంలో ముందు ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్లఐలయ్య నేతత్వంలో ప్రజలు మెప్పు పొందే విధంగా పాలన సాగిస్తుంటే కండ్లు లేని కాబోతూల్ల మాటలు గారిడితో మభ్యపెట్టి మాట్లాడుతుంటే ఆలేరు ప్రజలు మిమ్మల్ని చీకొట్టిన వంకర బుద్ధి మార్చుకోని చేసే అభివృద్ధిని చూసి ప్రజలతో పాటు మీరు ఆనందపడండి ఇలాగే విమర్శిస్తే ప్రజలు మిమ్మల్ని గ్రామాల్లో తిరగనివ్వరు తస్మాస్ జాగ్రత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వెల్వర్తిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

వలిగొండ ఆగస్టు 26 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో శ్రీకృష్ణాష్టమి (గోకులాష్టమి) పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం దగ్గర సోమవారం సాయంత్రం యాదవ సంఘం అధ్యక్షులు చెముడాల మల్లేశం మరియు కమిటీ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసల అన్నమేరి శౌరి, మాజీ ఎంపీటీసీ గుండు శేఖర్, ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ నానమాల ఉప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, శీలోజు ఆంజనేయులు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 26 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయపురం మండల కేంద్రంలో శ్రీరాములింగేశ్వర దేవాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు శ్రీ గోకుల్ గొర్రెల కాపుల సహకార సంఘం,యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్,హాజరై ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం గ్రామ పురవీధుల గుండా దేవుడిని ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బచ్చనగోని గాలయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు ఉబ్బు బాలరాజు యాదవ్,కార్యదర్శి కడారి మల్లేష్ యాదవ్ సంఘం సభ్యులు సోమనబోయిన ఐలయ్య యాదవ్,జక్కల వెంకటేశం యాదవ్,గవ్వల జంగయ్య యాదవ్,మాజీ అధ్యక్షులు అందే యాదయ్య, జక్కల యాదయ్య,యువజన సంఘం అధ్యక్షుడు సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్,సభ్యులు బైక్ ని నరేందర్ యాదవ్,అందిట నరేష్ యాదవ్,సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్,లింగస్వామి యాదవ్,నిరంజన్,గంటిల శేఖర్,జక్కల శ్రీశైలం,గవ్వల సందీప్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు

నేరేడు చర్ల 26(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుతున్నారు విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలుపుకుంటూ శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులు శ్రీకృష్ణుడి వేషం గోపిక వేషాదరణలతో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రైవేట్ స్కూళ్లలో ఆటపాటలతో సంస్కృతి కార్యక్రమాల్లో చిన్నారులు పాల్గొని బహుమతులు అందుకున్నారు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలో దేవాలయాలలో ఘనంగా మహిళలు చిన్నారులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు చిన్నారులు శ్రీకృష్ణుడి వేషం గోపిక వేషాదరణలతో ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి.డబ్ల్యూ.జే.ఎఫ్. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సట్టు. శ్రీనివాస్ నియామకం

నేరేడు చర్ల 26(నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం రిపోర్టర్ సట్టు. శ్రీనివాస్ నియమితులైనట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఉచిత విద్య అందించేలా చూడాలని, నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని, హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పటల్లో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న కాలంలో జర్నలిస్టుల సమస్యల పైన జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిటీ పిలుపు మేరకు పోరాడుతామన్నారు. తన నియామకం పట్ల తోటి జర్నలిస్టులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు..

అక్షయ ఫౌండేషన్ ఐఐటి స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కోదాడ, ఆగస్టు 26 (నిజం చెపుతాం)

అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్లో ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు బాలకృష్ణుని, గోపికల వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఉట్ల పండుగ లో విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొని ఉట్లు కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కారెస్పాండెంట్ ప్రిన్సిపాల్ బిఎల్ నరసింహారావు ఉపాధ్యాయులు ఫాతిమా శిరీష కవిత విజయలక్ష్మి పుష్పలత స్రవంతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) మండలం కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో రైతులను మోసం చేసింది

సూర్యాపేట జిల్లా ఆగస్టు 26 నిజం చెపుతాం న్యూస్
సంకినేని వెంకటేశ్వరరావు

లిఈరోజు భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు(%బా%) మండలం మరియు చివేముల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నెమికల్ కేంద్రంలోని హయతి గార్డెన్ లో నిర్వహించడం జరిగింది... ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చి నేడు రైతులను మోసం చేస్తుందన్నారు... రైతు రుణమాఫీ కి 40 వేల కోట్లు అవసరం కాగా కేవలం 7000 కోట్లు మాత్రమే రిలీజ్ చేసి అందరికీ రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది.. రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకపోవడమే కాకుండా వానకాలం వ్యవసాయం కొనసాగుతున్న ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుంది..

ఈ సందర్భంగా ఆత్మకూరు(%బా%) బిజెపి సభ్యత్వ ఇన్చార్జిలుగా గుంటూరు వీరస్వామి, తుడి సారయ్య, తండు లింగయ్య , గుగులోతు రవీందర్ లను నియమించడం జరిగింది.... చివేముల మండల సభ్యత్వ ఇన్చార్జిలుగా షేక్ జానీ పాషా, పెద్దపోలు రాజశేఖర్, దొంగరి అంజయ్య, వీరన్న నాయక్ లను నియమించడం జరిగిందిఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా సభ్యత్వ ప్రముక్ చల్లమల్ల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, మండలాల అధ్యక్షులు పందిరి రాంరెడ్డి, పేర్వాల లక్ష్మణరావు , జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు పాటీ కరుణాకర్ రెడ్డి, బిట్టు నాగరాజు, జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

16ఏండ్లు... 34సార్లు...

అత్యవసర సమయంలో రక్తదానంతో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్

సూర్యాపేట ఆగస్టు 26 నిజం చెపుతా%శీ% న్యూస్

16ఏండ్ల కాలంలో 34సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను నిలిపి ఎంతో మంది ఆదర్శంగా నిలుస్తున్నారు సూర్యాపేటకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పాలెల్లి రమేష్..ఏ పాజిటివ్ రక్తం కావాల్సిన వారికి అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ తన వంతు సమాజ చేస్తున్నారు రమేష్..కరోన సమయంలో ఒకే ఏడాదిలో నాలుగు సార్లు రక్తదానం చేయగా రక్త కొరత లేకుండా సోషల్ మీడియా లో అన్ని రకాల గ్రూప్ లకు చెందిన వివిధ వర్గాలకు చెందిన వారితో గ్రూప్ ఏర్పటూ చేసి రక్తదానం చేసేందుకు నిత్యం అందుబాటులో ఉండే విదంగా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.. అదే విదంగా ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ అందిస్తూన్నారు. అంతేకాకుండా ఇంటింటికి తిరిగి పాత బట్టలను సేకరించి అనాథ ఆశ్రమంలో ఉన్న వారికి అందించి తన దౌతృత్వాన్ని చాటుకుంటున్నడు.. ఖాళీ సమయాల్లో వంట చేస్తూ వచ్చిన ఆదాయంతో చదువుకోలేని పేద పిల్లలను చదివిస్తూ సేవ గుణాన్ని చాటుకుంటున్నారు.. అవయవ దానంపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చేలా తన వంతు కృషి చేస్తున్నారు..హైదరాబాద్ కు చెందిన జీవన్ ధర్ సంస్థకు తన మరణాంతరం అవయవాలను దోనెట్ చేసేందుకు అగ్రిమెంట్ సైతం అందించారు రమేష్..

భారతరత్న సేయింట్ మాథర్ తెరిస్సా సేవలు చిరస్మరణీయం

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 26 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూర్యాపేట రూరల్ సి. ఐ. వై.సురేందర్ రెడ్డి చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణి చేసినారు బిషప్ దుర్గం ప్రభాకర్ఉమ్మడి నల్గొండ జిల్లా ఏ.ఐ. ఎఫ్.యం. టి.యస్. ఓ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలోసోమవారం పెన్ పహాడ్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మథర్ థెరిస్సా 114 వ జన్మదిన వేడుక సందర్భంగా లి"ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మథర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజెషన్" నల్గొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట రూరల్ సి. ఐ.వై.సురేందర్ రెడ్డి, డాక్టర్ కె. శ్రవంతి, పెన్ పహాడ్ యస్. ఐ. పెఠిక రవీందర్ చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మథర్ తెరిస్సా సేవలు చిరస్మరణీయం అనీ సమాజంలో ఆమె సేవా ప్రపంచంనీకే ఆదర్శం అనీ అన్నారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ థెరీసా (ఆగష్టు 26, 1910 – సెప్టెంబర్ 5, 1997), ఆగ్నీస్ గోక్షా బొజక్షు గా జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసి. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారతదేశంలోని కోల్కతా (కలకత్తా) లో, 1950 లో స్థాపించింది. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు,(కుష్ఠు) రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసింది.ద్వారా 1970 ల నాటికి మానవతావాదిగా, పేద ప్రజలు, నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తి పొందింది. ఈమె తన మానవ సేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందిందనీ.మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి/ఎయిడ్స్, కుష్ఠు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించిందనీ.ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలచే ప్రశంసలు పొందిందని,ఆమె మరణానంతరం పోప్ జాన్ పాల్ %××% చే దైవ ఆశీర్వాదం (బీటిఫికేషన్),సేయింట్ మరియు బ్లెస్డ్ థెరెసా ఆఫ్ కలకత్తా బిరుదు పొందిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి రెవ. ధరవత్ లాకు నాయాక్,వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్ ,నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెన్ పహాడ్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. దేవతోటి జాన్ ప్రకాష్, నియోజకవర్గం గౌరవ సలహా దారులు రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ కొండేటి లాజర్,బ్రదర్ చెరుకు బాబు రావు,పాస్టర్ ఒగ్గు ప్రవీణ్, పాస్టర్ మొరుగురి రూబెన్, రెంటాల విజయమ్మ,ప్రకాష్ పాల్, జాషువా, గిద్యోన్, క్రిష్టఫర్,రాజు,బచ్చలకూరి ఆనంద్ బాబు, బానోత్ సుధాకర్, యడవెల్లి అబ్రాహాము,పాస్టర్ పాముల సంజీవ, బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి కల్పించాలి

42% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి–బీసీ జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ ప్రతినిధిఆగస్టు 26 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తీవ్రంగా డిమాండ్ చేస్తూ తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి ఇవ్వాలని. బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మీడియా రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, అనేక కేసులను తట్టుకుని, మిడత పట్టిన పటువైన నేతగా పేరు తెచ్చుకున్నారు. మల్లన్నకు బడుగు బలహీన వర్గాల సమస్యలు పూర్తిగా అవగాహన ఉన్న సామాజిక సేవకుడు. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికై, రాజకీయ రంగంలో కీలక స్థానానికి చేరుకున్నారు.అన్ని సామాజిక ప్రజలు ఉద్యోగులు తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి కట్టబెట్టడం ద్వారా బీసీల తో పాటు అన్ని కులాల సామాజిక వర్గాలతో పాటు నిరుద్యోగులకు, ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం ప్రాముఖ్యతను పెంచుతుందని కోరుతున్నారు. అలాగే, బీసీలకు ఇప్పటి ప్రభుత్వం వాగ్దానం చేసిన 42% రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, ఇది బీసీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ డిమాండ్లు ప్రజా ప్రయోజనాల పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి ఇవ్వాలని, అలాగే 42% రిజర్వేషన్ల అమలు వెంటనే ప్రారంభించాలని బలుగురు శ్రీనివాస్, బంటు శ్రీనివాస్, ఉబ్బ పెల్లి కాశయ్య, ఎస్.కె అబ్దుల్లా, వల్లాల అమృతా రెడ్డి ,గొట్టిముక్కల లక్ష్మణాచారి, టాగూర్ రామకృష్ణ పత్రికా ద్వారా విజ్ఞప్తి చేసినారు ...

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు26(నిజం చెపుతాం): ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సిఫార్సుతో సంస్థాన్ నారాయణపూర్ మండలం రాచకొండ తండాకు చెందిన కాట్రోతు కేవ,కు 22500,ఇరువై రెండు వేల ఐదువందల ముఖ్యమంత్రి సహాయ నిధిని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కరంటొతు శ్రీను నాయక్,నయీమ్ షరీఫ్,నాతి లక్ష్మణ్,బాలగోని మల్లేష్, కుందా రపు యాదయ్య,చిలువేరు అంజయ్య, బద్దుల యాదగిరి,తరులు పాల్గొన్నారు.

వివేకానంద కోచింగ్ సెంటర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు26 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం విద్యానగర్ లోని వివేకానంద కోచింగ్ సెంటర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్ని కృష్ణులు మరియు గోపికల వేషధారణలో విచ్చేశారు.చిన్నికృష్ణులు నెత్తిమీద కిరీటం, నెమలి పించం,పిల్లనగ్రోవి తో బుడిబుడి అడుగులు వేసుకుంటూ చూపరులను ఆకర్షించారు.శ్రీకృష్ణులు మరియు గోపికలు వేషధారణలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని పాటలకు సామూహికంగా నృత్యాలు చేసి కోచింగ్ సెంటర్ ను ఒక బృందావనంగా తలపించారు.ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడు అన్నారు. హిమాలయాల నుండి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ శ్రీ కృష్ణ జన్మాష్టమని,శ్రీకృష్ణుడు బోధించిన సత్యం,ధర్మం న్యాయం మరియు నైతిక విలువలను పాటిస్తూ సమస్త మానవాళి జాగృతం కావాలన్నారు. అధ్యాపకులు పబ్బు సిద్ధార్థ,మానస,మంజుల మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

"సెప్టెంబరు 1న సంగారెడ్డిలో బాంసెఫ్ 11వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి"

బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 26(నిజం చెపుతాం)

సెప్టెంబరు1న సంగారెడ్డి అంబేద్కర్ భవన్ లో బాంసెఫ్ తెలంగాణ రాష్ట్ర 11వ మహాసభలు నిర్వహిస్తున్నామని బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య తెలిపారు. సోమవారం రోజు భువనగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ ల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ.. ఈ మహాసభల ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్య అధితిగా బాంసెఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాన్యబర్ డి.అర్.ఓహెూల్ హజరవతరని తెలిపారు. ఒబిసి కులగణన చెయకపోవడం రాజ్యాంగ విరుద్దమన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని ఎన్నికలలో ప్రజలు కట్టడి చెసి తగిన బుద్ది చెప్పారన్నారు.ఓబిసిల కులాధిరిత జనగణన చేయకపోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులను అధికారాలను ఉల్లంఘించడమేనన్నారు.ఈ మహాసభలో ఈవిఎం లను నిషేధించి బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు జరపాలని,బిసి జనగణణన,ప్రవేటికరణ తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందిస్తామని చెన్నయ్య తెలిపారు.ఈ మహాసభలను బహుజన మూల వాసులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. డిబిఎఫ్ జాతీయ కార్యద్శి పి.శంకర్ మాట్లడుతూ.. ఇటివల రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపై లాకప్ హింస పెరిగిపొతున్నాయన్నారు. లాకప్ హింసకు పాల్పపడుతున్న పొలీసులపై ఎస్సీ,ఎస్టి అట్రాసిటి కేసులు నమోదు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో పియంసి రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ బీర్ల ఐలయ్య

చిన్న గౌరాయపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

యాదగిరిగుట్ట, ఆగస్టు26(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంటు ను సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించరూ. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న గౌరాయపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, రేషన్ షాప్, అంగన్ వాడి కేంద్రం ఏర్పాటు చేస్తానని, మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ ప్రజలుఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వారం రోజుల్లో బోరు వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాలు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, అర్హులందరికీ ఆరు గ్యాలటీలు అమలు చేస్తామని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రుణ విముక్తి చేసామని అన్నారు. త్వరలో ప్రతి గ్రామానికి 20 నుంచి 30 ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,గ్రామ శాఖ అధ్యక్షులు సూర శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అనురాధ, ఎంపీటీసీ పద్మ, సాదువెల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ ఆడెపు నవీన్, బల్లయాదేశ్,బింగి రమేష్, భాస్కర్, బొమ్మ సురేష్,గోలి భాను, కిరణ్, సూరా స్వామి, బాల్ నరసింహ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహణ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 26 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాదవ సోదరులతో కలసి నృత్యం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాబోయే శ్రీ కృష్ణ జన్మాష్టమి వరకు మిర్యాలగూడ యాదవ సంఘం భవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ఈ భవనం ప్రారంభోత్సవానికి తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ యాదవ సోదరులు, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 26 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్ళపల్లి గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.వంగూరి ఇస్తారు,తండ్రి మల్లయ్య,56,000,వంగూరి శ్రీవల్లి,తండ్రి రామకృష్ణ, 40,000,వరికుప్పల పద్మ,భర్త వెంకటేష్,20,000 లకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాజీ సర్పంచ్ వంగురి సత్తయ్య,మాజీ ఉప సర్పంచ్ ఐతరాజు చంద్రయ్య,జక్కర్తి రాజు,గ్రామ శాఖ చింతకాయల జంగయ్య,మాజీ వార్డు మెంబర్ వరికుప్పల సత్తయ్య,జక్కర్తి సత్తయ్య,గుండుపంగ చంద్రయ్య, బొమ్మరిగొని లక్ష్మయ్య,ఆత్కూరి పెంటయ్య,జక్కర్తి కృష్ణ,జక్కర్తి నరసింహ,శ్రీరాముల రవి,వావిళ్ళ శ్రీకాంత్,వంగూరి రామకృష్ణ,పర్సగొని మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తొలి మేయర్, సంస్కరణలకు ఆద్యుడు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 131వ జయంతి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 26 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ అమరవీరుల స్థూపం వద్ద, సోమవారం బీసీ జేఏసీ మరియు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 131వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బిజెపి నాయకులు బంటు సైదులు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో– కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడుతూ, కృష్ణస్వామి ముదిరాజ్ ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర సమరయోధుడు, హైదరాబాద్ నగర మొదటి మేయర్, రచయిత, జర్నలిస్టు, ఆర్కిటెక్ట్ మరియు బహుజన సంఘాల నిర్మాత అని కొనియాడారు.శంకర్ నాయక్ పేర్కొన్న దాని ప్రకారం, కృష్ణస్వామి ముదిరాజ్ తన జీవితాంతం ముదిరాజ్ జాతితో పాటు బహుజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిన ఆయన, నగరానికి ఏనాడో నక్షాన్ని అందించి, తన కుటుంబం గురించి ఆలోచించకుండా, బహుజన సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని శంకర్ నాయక్ మరియు ఇతర నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు కృష్ణస్వామి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ నేతలు, కార్య కర్తల సమక్షంలో కార్యక్రమం నిర్వహణఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రతి ఊరులోని ముదిరాజ్ సోదరులు కృష్ణస్వామి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి జాతి ఐక్యతకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.

రామోజీ ఫిలిం సిటీ,లో వరల్డ్ ఫోటోగ్రఫీ డే

అవార్డు అందుకున్న సంస్థాన్ నారాయణపురం ఫోటోగ్రాఫర్ మాధగోని వెంకటేష్ గౌడ్

రిపోర్టర్ కృష్ణ, సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 26 (నిజంచెపుతాం): రామోజీ ఫిల్మ్ సిటీ వారు నిర్వహించిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే,19 నుండి 25 వరకు,2024 సెల్ఫీ,మెమోరీస్ ఫన్ కాంటెస్ట్,కాంపిటేషన్ నిర్వహించారు.ఈ కాంపిటీషన్లో ఫోటోలను ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్,లలో పోస్ట్ చేయగా ఐదు ఫోటోలను సెలెక్షన్ చేశారు.అందులో సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్,మాదగోని వెంకటేష్ గౌడ్,తీసినటువంటి ఫోటో,రామోజీ ఫిల్మ్ సిటీ,లో అందాలను అందమైన ఫ్యామిలీ సెల్ఫోన్లో చిత్రీకరిస్తున్నటువంటి ఫోటోకి అవార్డు వచ్చింది.ఈ సందర్భంగా మాధగోని వెంకటేశం ఫిలిం సిటీ, వారికి ఫోటో,వీడియో,సంక్షేమ సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జననీ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలకు ఆహ్వానము

ఆలేరు ఆగస్టు 26 (నిజం చెపుతాం)

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన విద్యార్థుల ప్రతిభకు అను గుణంగా వ్యాసరచన పోటీ పరీక్ష నిర్వహించి విజ యం సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారం అవార్డు కార్యక్రమంను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ నిర్వాహకులు కే.కమలాకర్, నైజాం భాస్కర్ మరియు పీ.ఆనంద్ లు సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన ప్రతి స్కూల్ లోని 8వ, 9వ మరియు 10వ తరగతుల నుండి ప్రతి తరగతికి ఐదుగురు విద్యార్థులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలని తెలిపారు. విషయం: విద్యార్థి విజయంలో ఉపాధ్యాయుని పాత్ర గూర్చి వ్రాయాలని అన్నారు. వేదిక:ఎస్.ఆర్.కే. వి ఆలేరు లోన్ సెప్టెంబర్ రెండవ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఆ సంస్థ నిర్వాహకులు కే.కమలాకర్ కన్వీనర్ 9849790604,మైదం భాస్కర్ చైర్మన్ 939231 1443, పేరపు ఆనంద్ అధ్యక్షులు 86882731143 సంప్రదించవచ్చు అన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ గోదల శంకర్ రెడ్డి

మునుగోడు,ఆగస్టు 26(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదల శంకర్ రెడ్డి,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని,కెసిఆర్ కి ఎదురు నిలబడిన ఒకే ఒక్క నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉన్న వ్యక్తి,ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునే నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుంది: త్రిపురారం ఏఈ రవీందర్ రెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 26 (నిజం చెపుతాం)

అనవసరపు ఖర్చులు మానుకొని కొంతలో కొంతైనా పేదలకు వెచ్చించి అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ త్రిపురారం ఏ ఈ రవీందర్ రెడ్డి తెలిపారు .సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు ఇట్టి అన్నదానం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మిగిలిన వారు కూడా అన్నదానం చేయాల్సిందిగా ఆయన కోరారు. మిల్క్ ఆన్ వీల్స్ కార్యక్రమం కోఆర్డినేటర్ లైన్ మా చిట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అల్పాహార వితరణ కార్యక్రమం నేటికి 660 రోజున దాతలుగా త్రిపురారం ఏ ఈ రవీందర్ రెడ్డి జన్మదిన మరియు మా శెట్టి కళావతి వర్ధంతి సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ దివ్యాంగ, లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వనిత డైమండ్ సభ్యులు మరియు లైన్ లీడర్స్ కొల సైదులు, బియ్యం నాయుడు, మాశెట్టి అశోక్, సింగు రాంబాబు, శంకర్ నాయక్, ఐ టెక్నీషియన్ రమేష్, మాశెట్టి మౌనిక, ముత్తా మానస, శంకర్ రెడ్డి, సామ శ్రీనివాస, మధు గట్టు, వెంకటేశ్వర్లు వాలంటరీ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

వనజీవి రామయ్య స్ఫూర్తితో వన విత్తనాలు నాటడం

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 26 (నిజం చెపుతాం)

వనజీవి రామయ్య గారి స్ఫూర్తితో గాంధీ నగర్ యువత ఆధ్వర్యం లో వేసవిలో సేకరించిన లక్ష విత్తనాలు దామరచర్ల మండలం, వీర్లపాలెం, ధర్మల్ ప్లాంట్ పరిసర ప్రాంతాలలో, ఒకే రోజు సుమారు 60,000 నేరేడు, సుబాబ్, మామిడి, పొగడ విత్తనాలు చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికుడు, ప్రకృతి సేవా అవార్డు గ్రహీత అవిరేండ్ల సందీప్ కుమార్, అంబేద్కర్ యువజన పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, ఉబ్బపల్లి పవన్, కందిగంటి రాజా, ఎస్.కె. రోహిద్, కందిగంటి ప్రశాంత్, దైద పవన్ తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనం కాపాడుతుందని వారు తెలియజేశారు. చెట్లను నరికి వేయడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతాలు తగ్గుతాయని, ఇది భవిష్యత్ తరాలకు సమస్యలు తెచ్చిపెడుతుందని పిలుపునిచ్చారు.

శ్రావణ మాస ఘనంగా అనగాష్టమి వ్రతములు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 26 (నిజం చెపుతాం)

శ్రావణ మాసం కృష్ణాష్టమి సందర్భంగా రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో సోమవారం శ్రీ అనగాష్టమి వ్రతములు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంలో ఆలయంలో నాగ సాయి మరియు దత్తాత్రేయ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆ తర్వాత భక్తుల సమక్షంలో సామూహిక వ్రతములు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొని, ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య సోమన్న పూజాకార్యక్రమాలను సమన్వయంచేశారు. ముఖ్యంగా పందిరి సత్యనారాయణ, జగన్నాథ రావు, జానకి రాముడు, రవి కిరణ్, విక్రం, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కళ్యాణి, భవాని, శారద తదితర భక్తులు ఈ వ్రతంలో పాల్గొన్నారు.వ్రత కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాక, భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి, అందరికీ ఆధ్యాత్మిక పరవశాన్ని అందించారు.

మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన ...

రాజపేట, ఆగష్టు 26(నిజంచెపుతాం)

మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రావణమాసం సోమవారం రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది.సామూహికంగా అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బుడమ సత్యనారాయణ,బిర్రు శ్రీను, నంగునూరు రాజు,నాల్ల శేఖర్, కునూరు భిక్షపతి,సాయికిరణ్,కూనూరు బిక్షపతి, సోమసాని చంద్రం,రేపాక భాగ్యలక్ష్మి, బిర్రు భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, , మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్,భూమిక,కనిష్క భోగ లత, ఎక్కల దేవి సోమరాజు,మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పాముకాటుకు గురైన మహిళా రైతుకు సేవలందించిన గౌటే ఫౌండేషన్

స్పందించిన ప్రభుత్వ విప్, బీర్ల ఫౌండేషన్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు

ప్రాణాపాయం నుండి బయటపడ్డ బిళ్ళకుదురు నాగమ్మ

రాజాపేట,ఆగస్టు 26 (నిజంచెపుతాం)

రాజపేట మండల కేంద్రంలోని మహిళా రైతు బిళ్ళకుదురు నాగమ్మ సోమవారం పాముకాటుకు గురికాగా వెంటనే స్పందించిన గౌటె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ సభ్యులు గ్రామస్తులతో కలిసి తన వాహనంలో ఆసుపత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే మహిళా రైతు నాగమ్మ కోల్బాయి వద్ద వ్యవసాయ పొలంలో ముదురు తీసే సందర్భంలో పాముకాటుకు గురైంది.ఈ సమాచారం తెలుసుకున్న గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ సభ్యులు, గ్రామస్తులు మేడిశెట్టి సురేందర్, సంగం మధు, వేణులతో కలిసి రాజపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెఫర్ పై భువనగిరి ఆసుపత్రికి గౌటె లక్ష్మణ్ సొంత వాహనంలో తరలిస్తూ పరిస్థితిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ వాహనం పంపించారు. గౌటె లక్ష్మణ్ వాహనం లో నుండి బీర్ల ఫౌండేషన్ వాహనంలోకి పాముకాటుకు గురైన బిళ్ళకుదురు నాగమ్మను తరలించి భువనగిరి ప్రభుత్వ ఆసు పత్రిలో చేర్పించారు. పరిస్థితిని డాక్టర్లకు వివరించి దగ్గరుండి వైద్య సేవలు అందేలా చూసారు. సకాలంలో ఆసుపత్రికి రావడంతో ప్రమాదం నుండి బయటపడినట్లు వైద్యులు తెలిపి,అవసరమైన పరీక్షలు వైద్య సేవలు అందించారు. ఐదు గంటలపాటు అబ్జర్వేషన్ లో ఉండాలని వైద్యులు సూచించారు.గౌటె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ తో పాటు సేవలందించిన సురేందర్, మధు,వేణులను పలువురు అభినందించారు.

ఎస్.ఎఫ్.ఐ బృందానికి ఓఆర్ఎస్ పాకెట్లు అందజేసిన మంగ అరవింద్

ఆలేరు ఆగస్టు 26 (నిజం చెపుతాం)

ఎస్.ఎఫ్.ఐ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర లో భాగంగా సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చేరుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా ఎస్.ఎఫ్.ఐ బృందానికి మద్దతు తెలుపుతూ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న వారందరికీ ఎస్ఎఫ్ఐ ఆలేరు మాజీ డివిజన్ సెక్రెటరీ మంగా అరవింద్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.

29న రుణమాఫీ రైతుబంధు కోసం కలెక్టరేట్ ముందు ధర్నా -జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 26 (నిజం చెపుతాం)

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఈనెల 29న కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 42 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించారని, కానీ కేవలం 17 వేల కోట్లు మాత్రం మాఫీ చేశారని తెలిపారు 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. ముఖ్యంగా ఎన్పిఏ రైతులకు రుణమాఫీ కాలేదని వారందరికీ రుణమాఫీ చేయాలని కోరారు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు సీజన్ ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పెట్టుబడి సహాయం అందించకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా అమలకు క్షేత్రస్థాయిలో అభిప్రాయాలను కూడా సేకరించారని తక్షణమే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ నెల 29న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాకు జిల్లాలోని రుణమాఫీ కానీ రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయాలని కోరారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టులో నిండుగా నీళ్ళు ఉండడం వల్ల సాగుకు నీటి విడుదల చేయడంతో పాటు చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు కాల్వ చివరి భూములకు నిరందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి,వినోద్ నాయక్, నాయకులు పాపా నాయక్, దయానంద్, ఎల్లయ్య, , రామారావు, చాంద్ పాషా, బాషా తదితరులు ఉన్నారు

సాదువెల్లిలో శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా నగర సంకీర్తన

యాదగిరిగుట్ట,ఆగస్టు 26 (నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో,శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో,శ్రీ అదరాసు శ్రీధర్ శర్మ వారి పర్యవేక్షణలో, శ్రీ పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న,శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని, గ్రామ గ్రామానికి జరుగుతున్న నగర సంకీర్తనలో భాగంగా, శ్రీ కృష్ణా జన్మాష్టమి సందర్భంగా పొట్టిమర్రి శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమము భక్త బృందం, సాదువెల్లి శివాంజనేయ భక్త భజన మండలి ,రఘునాధపురం హరే రామ హరే కృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో, శ్రావణమాసం సోమవారం ఉదయం శ్రీ కృష్ణా జన్మాష్టమి పర్వదినాన్ని పునస్కరించుకొని,భగవత్ భక్తులందరూ శ్రీ శివాంజనేయ ఆలయం నుండి గ్రామగ్రామ ప్రధాన వీధుల్లో అత్యంత వైభవముగా హరే రామ నామ మంత్రాన్ని ఘనంగా జపిస్తూ నగర సంకీర్తన నిర్వహించి భగవాన్ నామం ప్రచారం గావించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరు పాఠశాలను సందర్శించిన ఎన్సిసి పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామదురై..

ఆలేరు ఆగస్టు 26 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎస్.సెంథిల్ రామదురై సందర్శించారు.ఈ సందర్భంగా కంబైన్డ్ వార్షిక శిబిరంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్ లు అందజేశారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎన్సిసి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు.ఉపాధ్యాయుల ను ఉద్దేశించి కల్నల్ సెంథిల్ రామదురై మాట్లాడుతూ ఆలేరు పాఠశాలలో ఎన్సిసి చాలా పేరుపొందిందని,దీనికి ఎన్సిసి అధికారితో పాటు ఈ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని అన్నారు.ఆలేరు ఎన్సిసి విద్యార్థులకు బెటాలియన్ లో మంచి పేరు ఉందని, దానికి కృషి చేస్తున్నది ఎన్సిసి అధికారి మరియు పాఠశాల ఉపాధ్యాయ వర్గమే అని తెలిపారు. రాబోయే కాలంలో కూడా ఈ సహకార భావనతో విద్యార్థులను ఎన్సీసీలో చేరేలా ప్రోత్సహించాలని,తద్వారా పరోక్షంగా దేశ రక్షణలో పాలుపంచుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతిసారి ఈ పాఠశాల ఎన్సిసి విద్యార్థులు ఐ ఐ ఐ టీ లో సీట్లు పొందడం సంతోషమని,అలాగే ఈసారి కూడా రాబోయే పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు పొంది ఐఐఐటి లో సీట్లు సాధించాలన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కమాండింగ్ అధికారిని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల, ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, నరేంద్రస్వామి, బి. సైదులు, పరమేశ్, జె. సైదులు, మేఘ రాజు, సత్యనారాయణ, శంకర్ రెడ్డి, శ్రీధర్, హేమలత, సుజారాణి, రోహిణి, జ్ఞాన ప్రసూన, కవిత తదితరులు కాడేట్లు అఖిల, మానస, వినీల్, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

నా బాధ్యతగా - నేనొక అడుగునై...

నేను పుడమి జీవిని – నాది జీవ వైవిధ్యం
నా మతం సహజ జీవన ప్రపంచం నాది మానవత,
సమానత సమాజం నా అభిరుచి అందమైన ఆమని నాకు గౌరవం ప్రాకృతిక ప్రపంచం
నా కృతజ్ఞత అందరి కన్నీళ్ళు తుడవడం
నా విజయం నా విద్యార్థుల్ని జీవన వైవిధ్యానికి మళ్ళించడం.

ఆచార్య కుంతావత్ కమలాకర్

ఆరుట్ల రామచంద్రారెడ్డి స్ఫూర్తితో భూ పోరాటాలు నిర్వహించాలి...

గోద శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి

ఆలేరు ఆగస్టు 26 (నిజం చెపుతాం)

సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన ఆరుట్ల రామచంద్ర రెడ్డి స్ఫూర్తితో భూ పోరాటాలునిర్వహించాలని నిరుపేదలకు భూములు పంచాలని ప్రజలకు పిలుపునిచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో సోమవారం నాడు కామ్రేడ్ రవి అధ్యక్షతన నిర్వహించిన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ హరిజన బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ప్రభుత్వం భూములు పట్టాలు పంపిణీ చేసినవి ఆలేరు నియోజకవర్గం లోని భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిరుపేదల భూములు తక్కువ ధరలకు కొనుగోలు చేసి కాగితాలు రాయించుకొని హరిజన భూములపై వచ్చిన ఫిర్యాదులు విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సాగు త్రాగునీటి సమస్య గత 40 సంవత్సరాలు గడిచినా గంధ మల్ల రిజర్వాయర్ బునాది గాని కాలువలకు నిధులు పెట్టకుండా పూర్తిచేయడం ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు.గుండాల మండలానికి జనగాం రిజర్వాయర్ ద్వారా చెరువులు కుంటలు వెంటనే నింపి%ఎ%సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.కొలనుపాక తో పాటు జిల్లాలో నీ పలు మండలాలలో రాత్రి సమయాలలో అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా అధికారులు ఇసుక వ్యాపారులు కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.ముందుగా ఆరుట్ల రామచంద్రారెడ్డి తోపాటు సాయుధ పోరాటంలో పాల్గొన్ననాయకులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజపేట ఆలేరు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆరుట్ల సుశీల దేవి తో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,కొల్లూరు రాజయ్య,చౌడబోయిన కనకయ్య చిగుర్ల లింగం లు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ గోదల శంకర్ రెడ్డి

మునుగోడు,ఆగస్టు 26(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదల శంకర్ రెడ్డి,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని,కెసిఆర్ కి ఎదురు నిలబడిన ఒకే ఒక్క నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉన్న వ్యక్తి,ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునే నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని తెలియజేశారు.పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

డీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా బోయ నాగేంద్ర ప్రసాద్

నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 26:

డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్ట్ యూనియన్ అనంతపురం జిల్లా అధ్యక్షులుగా బోయ నాగేంద్ర ప్రసాద్ ని నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తెలిపేరు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అక్రిడెషన్ కార్డు లేని జోర్నలిస్ట్ కి ఇంటి స్థలంలోతో పాటు ప్రభుత్వపథకాలు అందించాలని. జనరలిస్టులు ఎదురుకుంటున్న సమస్యపై అలుపెరుగని పోరాటం చేస్తూ చిన్న పత్రిక, పెద్ద పత్రిక అనే బేధం లేకుండా జర్నలిస్టుల హక్కులను కాపాడడమే డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఏ యూనియన్ తో నైనా కలిసి జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేందుకు ముందుంటామని ఆయన అన్నారు. డీజే ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బోయ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని సమస్యలు పరిష్కరించేందుకు కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. అనంతపురం జిల్లాలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్ని మండలాల్లో కమిటీలు నియమిస్తామన్నారు.

ఊలపల్లి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) ఆగస్టు 26..నిజం చెబుతాం న్యూస్:

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఊల్లపల్లి గ్రామంలో రాష్ట్ర రోటరీ క్లబ్ మరియు ఆంధ్రప్రదేశ్ స్మార్ట్ సిటీ సీఈవో కోట్ల శివశంకరరావు సహకారంతో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాఠశాలలో టెక్నికల్ ల్యాబ్ మరియు మహిళలకు అధునాతన సాంకేతిక కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారూ 2లక్షల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలో ల్యాబ్ నిర్మాణం మరియు అధునాతన సాంకేతికతో కూడిన 15 లక్షల విలువ చేసే 50 కుట్టుమిషన్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్ సభ్యులకు కోట్ల శివశంకర్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు అధునాతన సాంకేతికత కలిగిన కుట్టు మిషన్లు మహిళలకు ఇవ్వడంతో మహిళలు ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించి కుటుంబ పోషణ తద్వారా అభివృద్ధి చెందుతారని అదే విధంగా పాఠశాలలో పిల్లలకు ల్యాబ్ వల్ల విజ్ఞానం పెరిగే అవకాశం ఉందని తద్వారా మహిళలకు కుట్టు మిషన్ ఇవ్వడమే కాకుండా వారికి 15 రోజులు ఉచిత శిక్షణ ఇవ్వడం చాలా మంచి విష యమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు రమ్య శివ,ఊలపల్లి గ్రామ టీడీపీ నాయకులు తొండాపు సురేష్ రెడ్డి, అశోక్ చౌదరి, జనసేన మండల కన్వీనర్ ఇందల వీరబాబు,రోటరీ క్లబ్ సభ్యులు తెలుగుదేశం, బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు పాల్గొన్నారు...

తిరుమల శెట్టి ఉమాశంకర్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారం

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)26- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ రక్తదాన అన్నదాన చైతన్యకర్త మన పొన్నూరు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సామాజిక సేవ చేస్తున్న తిరుమల శెట్టి ఉమాశంకర్ కార్యవర్గ సభ్యులు చిలకపాటి సింహాద్రి కు విజయవాడకు చెందిన మదర్ సర్వీసెస్ సొసైటీ రెండో వార్షికోత్సవ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు కళా కేంద్రంలో జాతీయ సేవ పురస్కారం సంస్థ అధ్యక్షులు మల్లాది ప్రసాద్ రావు చేతులమీదుగా అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈరోజు మేము అందుకున్న ఈ జాతీయ సేవా పురస్కారం అనేది నాకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్క సేవ బృందంలోని సభ్యుడి కి మరియు మా రక్తదాతలకు అన్నదాతలకు సభ్యులకు చెందుతుందని తెలుపుతూ అలాగే ఈ సేవ పురస్కారం తమ మీద సమాజం గురించి మరింత బాధ్యతలను పెంచుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా తన సేవలు గుర్తించిన విజయవాడ మదర్ సర్వీస్ సొసైటీ సభ్యులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నిజం న్యూస (పొన్నూరు ప్రతినిధి)26- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని 8వ వార్డులో గల శ్రీకృష్ణ దేవాలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని పట్టణ ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఎంపీ..

నిజం న్యూస్ (మచిలీపట్నం)

మచిలీపట్నం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సోమవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎంపీ బాలశౌరి , మంత్రి కొల్లు రవీంద్ర , జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ పాల్గొని ప్రత్యేకంగా అలంకరించిన కృష్ణుని ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, గోమాతకు పూజలు చేశారు. చిన్నారులు గోపి కృష్ణుల అవతారంలో వేషధారణ వేసి భక్తులను ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి వేడుక ల్లో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా విద్యావ్యవస్థలో ప్రమాణాలు గణనీయంగా పెరగాలి

ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించాలి

పార్వతీపురం, ఆగస్టు 26(నిజం చెపుతాం ప్రతినిధి) : పాఠశాల ప్రత్యేక అధికారులు పాఠశాలను విధిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా విద్యావ్యవస్థలో ప్రమాణాలు గణనీయంగా పెరగాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు "మై స్కూల్ మై ప్రైడ్" కార్యక్రమం క్రింద ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు వారంలో కనీసం రెండు రోజులు పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు. పాఠశాల సందర్శనలో విద్యాబోధన, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయులు పుస్తకాల తనిఖీ, పాఠశాల పరిసరాలు, మా బడి మా తోట వంటి కార్యక్రమాలను తనిఖీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల్లో వివిధ సబ్జెక్టుల్లో వారి అవగాహన స్థాయిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆయా రంగాల్లో అవకాశాలు స్పష్టంగా తెలియజేయడం వలన ఇప్పటి నుండే స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్ళవచ్చని సూచించారు. ఇతర దేశాలకు సైతం వెళ్లి విద్యను అభ్యసించుటకు అవకాశాలను తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. ఐఐటి, ఐఐఎం, క్లాట్ తదితర జాతీయస్థాయి విద్య సంస్థల ప్రవేశాల వివరాలను కూడా వారికి తెలియజేసి అందులో ఏ విధంగా ప్రవేశం పొందవచ్చు అని తెలియజేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఇప్పటి నుండే పక్కాగా ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా ఉన్నత భవిష్యత్తు అందుకోగలరని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలోనే పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని అదే స్థానాన్ని నిలుపుటకు ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల కృషితో సులభంగా సాధించగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు.

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నాగార్జునకు సత్కారం

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)26- ఆగస్టు

కొండవీడు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో సోమవారం ముందస్తు తెలుగు భాషా దినోత్సవ%శీ% కార్యక్రమం లో పొన్నూరు పట్టణానికి చెందిన కవి, రచయిత తీ%శీ%డ్ర నాగార్జున ను సత్కరించారు. ఈ శతాధికా కవి సమ్మేళనంలో నాగార్జున పాల్గొని "జీవితం" అనే వచన కవితను వినిపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశిష్టా అతిథిగా పాల్గొన్న ఆచార్య డాక్టర్ బూసి వెంకటస్వామి, జాషువా అవార్డు వ్యవస్థాపకుడు ఐజాక్, కొండవీడు రచయిత సంఘ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నాగార్జున కు జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందించి సత్కరించారు. పట్టణ ప్రముఖులు ఈ సందర్భంగా నాగార్జున ను అభినందించారు.

వేంద్ర గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

కాకినాడ జిల్లా (వేంద్ర)ఆగష్టు 26..నిజం చెపుతాం న్యూస్..

రాష్ట్రీయ స్వయంసేవా సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం కాకినాడ జిల్లా పెదపూడి మండలం వేంద్ర గ్రామంలో ఘనంగా జరిగింది. గ్రామ ప్రముఖులాసమక్షంలో ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు నిర్వహించిన కార్యక్ర మం స్ఫూర్తి దాయాకంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఆచంట సుబ్రమణ్యం , నర్ల గోపాల్ , నర్ల శ్రీనివాస్ , ఆచంట సుబ్బారావు తదితర ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సమిష్టి గా రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష అంటూ నినాదాలు చేసారు.

మోడరన్ హైస్కూల్ నందు ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఆగష్టు 26..నిజం చెపుతాం న్యూస్..

రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ హైస్కూల్ నందు అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఆసాంతం చూపరులను ఆకట్టుకున్నాయి.బాలకృష్ణుడు మరియు గోపికల వేషధారణలో విద్యార్థులు అలరించారు.గుణ్ణం వీర్రాజు బృందం ప్రదర్శించిన కోలాటం ప్రదర్శన కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు మాట్లాడుతూ... భారతదేశం కర్మభూమి అని, పుణ్యభూమి అని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రంథం భగవద్గీతను సాక్షాత్తు శ్రీకృష్ణుడు బోధించడం భారతీయులందరికీ గర్వకారణం అని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.. విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల, ఆధ్యాత్మిక విషయాల పట్ల అవగాహన కలుగజేయుటకు శ్రీకృష్ణాష్టమి గొప్ప వేడుకని అన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఎం.చిట్టిబాబు, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నరసింహరాజు, నాగసూరన్నలకు మదర్ థేరిసా నేషనల్ అవార్డులు

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) ఆగష్టు 26..నిజం చెపుతాం న్యూస్..

సేవా మూర్తి మదర్ థెరీసా జన్మదినం సందర్భంగా విజయవాడలో అక్కినేని నాగేశ్వరరావు కళా వేదిక నందు మదర్ సర్వీసు సొసైటీ ఫౌండర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో అందజేసిన మదర్ థెరీసా జాతీయ అవార్డులలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామానికి చెందిన కొక్కిరిమెట్ల నరసింహరాజు మరియు కొమ్మను నాగ సూరన్న కు మదర్ థెరీసా జాతీయ అవార్డు అందజేసారు. ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ సమాజంలో చైతన్యవంతమైన పాత్ర పోషిస్తున్నందుకు వీరికి అవార్డు అందజేసినట్లు సొసైటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

గ్రామ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇరిగేషన్ శాఖలో ఏఈలుగా సర్దుబాటు

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)26- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సచివాలయాల ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. సచివాలయాల్లో అవసరానికి మించి ఉన్న సిబ్బందిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది.వైసీపీ హయాంలో ఏర్పాటైన సచివాలయాలను కొనసాగిస్తూనే సిబ్బంది సేవల విషయంలో మాత్రం ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అవసరమైన మేరకు వారి సేవలను వినియోగించుకుంటూ మిగిలిన సిబ్బంది ని ఇతర శాఖల్లో సర్దుబాటు దిశగా నిర్ణయం తీసుకోనుంది.

ప్రక్షాళన

సచివాలయాల్లో సిబ్బంది సేవలు...సర్దుబాటు పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవసరం ఉన్నంత వరకే సిబ్బందిని ఉంచి వారి సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని యోచిస్తోంది. మిగతావారిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ముందుగా గ్రామ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇరిగేషన్ శాఖలో ఏఈలుగా సర్దుబాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇలా 660 మందిని ఏఈలుగా తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్‌కి ఆదేశాలిచ్చినట్లు సమచారం.

సర్దుబాటు

ప్రస్తుతం రాష్ట్రంలో 15 వేలకుగా పైగా గ్రామ-వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,34,000 మంది సిబ్బందికి గాను ప్రస్తుతం 1,26,000 మంది ఉన్నారు. సగటున 8 మందికి పైబడి ఉన్నారు. చాలా సచివా లయాల్లో 10 నుంచి 14 మంది వరకు ఉన్నారు. వీరిలో నలుగురైదుగురిని మాత్రమే సచివాలయాల్లో ఉంచి మిగతా సిబ్బందిని ఆయా శాఖల్లో సర్దుబాటు చేసుకోవడం ద్వారా ఉద్యోగుల కొరతను నివారించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఇరిగేషన్‌తో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి పథకం విభాగాల్లో ఏఈల కొరత ఉంది. ఈ ఉద్యోగాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది.

కసరత్తు

గ్రామ సచివాలయాలు గ్రామ పంచాయతీలకు సమాంతర వ్యవస్థలుగా మారాయి. వీటి మధ్య సంబంధాల్లో స్పష్టత లేదు. గ్రామ సచివాలయాల్లోని కార్యదర్శులు పలు శాఖల ఆదేశాలతో పనిచేస్తున్నారు. ఇదే పరిస్థితి వార్డు సచివాలయాల్లోనూ నెలకొంది. వాటిలోని కార్యదర్శులు ఎక్కువగా మున్సిపల్ శాఖతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. వార్డు సచివాలయాల్లో పనిచేసే రెవెన్యూ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ -రెగ్యులేషన్, శానిటేషన్ కార్యదర్శులను తగ్గించాలనే సిఫార్సులు ప్రభుత్వానికి అందాయి. దీంతో, ఇప్పుడు ప్రక్షాళన దిశగా ప్రభుత్వం ప్రక్షాళన దిశగా తీసుకొనే నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

బి ఆర్ ఎస్ నాయకులు పంగ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు, ముఖ్య అతిథి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుడు పంగ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను స్వరూప్ రెడ్డి కాలనీ లో అభి సాయి దత్త ట్రస్ట్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆశ్రమంలోని పిల్లలకు ఆడుకోవడానికి క్రికెట్ కిట్ బహుమతిగా ఇచ్చి అన్న ప్రసాద్ విత్తరణ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అరటికాయల భాస్కర్ ముదిరాజ్ ,ఆకులమహేందర్, చింతల్ నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, టంటం వీరేష్, ఐలేష్, అంజయ్య, నిరంజన్ ,సుక్క కిరణ్, శీను, రంగ భాస్కర్, రామ్ రెడ్డి , పెంజర్లా సాయి రెడ్డి, గంధం సంపత్ , సల్ల సందీప్ రెడ్డి,పంగ యాదగిరి రెడ్డి నవీన్ గౌడ్, పోల్కం దుర్గాప్రసాద్, చిలుకూరు శ్రీకాంత్, రేకల శీను, జిన్నా నరసింహ, భాష, వెంక రెడ్డి , టిఆర్ఎస్ ముఖ్య నాయకులు స్వరూప రెడ్డి కాలనీ వాసులు పాల్గొనడం జరిగినది.

శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు

సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 26(నిజం చెవుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం పరిధిలోని శ్రీ రాధాకృష్ణ మందిర్ లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు నారాయణఖేడ్ శాసనసభ్యులు.. అనంతరం మందిర నిర్వాహకులు ఎమ్మెల్యే గారి దంపతులను శాలువాతో సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు అశోక్ రెడ్డి పి ఏ సి ఏస్ ఛైర్మెన్ మరియు మున్సిపల్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చేక్కులు అందించిన కాంగ్రెస్ నాయకులు

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 26 (నిజం న్యూస్): సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని లబ్ధిదారులకు అందజేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో సీఎం సహాయనిది ఎల్ఓసిల కోసం అధికారుల చుట్టూ తిరిగే వాళ్ళమని.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రజల కష్టాలను కన్నీళ్లు గ్రహించి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ మండల నాయకులతో తెలుసుకొని ప్రజల అవసరాలు తీరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగ ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి పీజే బాబు, జిల్లా కార్యదర్శులు కృష్ణ రెడ్డి, బోయజ్, వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, కొత్తకోట పట్టణ సీనియర్ .నాయకులు సలీం ఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, ముంత లక్ష్మయ్య, రంగ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చర్ల పల్లి శేఖర్ రెడ్డి, రాములు, సంద వెంకటేష్, మండల ప్రచార కార్యదర్శి మోహన్ రెడ్డి, పట్టణ కార్యదర్శి రవీందర్ రెడ్డి, కదిరే సాయిలు యాదవ్, సుభాష్, ముంత సాయిలు యాదవ్,సాయిరాం, మతిన్, కరాటే శీను, జైకే రాజు, ఈజాజ్ అలీ,యాదయ్య సాగర్, భాస్కర్, మహేష్, అంజన్న యాదవ్ , బాలరాజ్, మహేష్, మొద్దు నవీన్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, మహేష్, బాబా,రఫీక్, వినోద్, దేవరకద్ర జిఎంఆర్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో శ్రీకృష్ణ లీల నృత్య మాల, ప్రదర్శించిన కామాక్షి కళాక్షేత్రం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్)ఉప్పల్ మినీ శిల్పారామం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కామాక్షి కళాక్షేత్రం గురువు కుమారి శివాని భాగవతుల శిష్య బృందం కూచిపూడి"కృష్ణ లీల– నృత్య మాల" ప్రదర్శన ఆద్యంతం అలరించింది. బ్రహ్మాంజలి, వినాయక కౌతం, మహా గణపతిమ్, తాండవ నృత్యకారి, నారాయణీయం, శృంగార లహరి , నారాయణీయం, ముద్దుగారే యశోద, మండూక శబ్దం, హిందోళం తిల్లాన అంశాలను తన్వి, నిత్య, ధృతి, సమన్విత, శ్రీనిక, శ్రీవిద్య, వినూత్న, అభిజ్ఞ, నైనా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రామగిరి మహారాజ్ పై ఫిర్యాదు - కల్వకుర్తి ముస్లిం జేఏసీ నాయకులు

- రామగిరి మహారాజ్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్.
- ముస్లింల ప్రవక్తల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.
- ఎవరి మతాలను వారు గౌరవించుకోవాలి, మతం పేరుతో అనుచిత వాక్యాలు చేయకుండా కొత్త చట్టాలు అమాల్ లోకి తీసుకురావాలి.

కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 26 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెవుతాం):–కల్వకుర్తి పట్టణంలోని మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని కల్వకుర్తి ముస్లీం జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి చెందిన రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలో ముస్లీం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పాతబస్తీ నుండి పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామగిరి మహారాజ్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై మాధవ రెడ్డి కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంత రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యుల పట్ల అవమానకర తప్పుడు వ్యాఖ్యలను చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. రామగిరి మహారాజ్ మాటలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని మండిపడ్డారు.ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు వల్ల దేశంలో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉన్నదని అభిప్రాయపడ్డారు.ముస్లీం సమాజానికి రామగిరి మహారాజ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఏజాస్, తహేర్ అలీ,ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సత్తార్,ముస్లీం జేఏసీ నాయకులు పప్పు, మనూద్,ఖాదర్,విక్కి,రఫీ,సోఫి,ఖాదర్,సలాం,సోఫీ, ఖుద్దుస్,అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

జవహర్నగర్,నాగారం, దమ్మాయిగూడా, కీసర,ఘట్కేసర్ ప్రాంతాల ప్రజల గుండెల్లో గరళాన్ని నింపుతున్న ప్రభుత్వాలు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మాజీ ఎంపీపి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్)ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి రాజకీయ అస్తిత్వం కొరకు లక్షల మేర ఉన్న జవహర్ నగర్, నాగారం, దమ్మాయిగూడా, కీసర,ఘట్కేసర్ ప్రాంతాల ప్రజల ఓట్ల కొరకు డంపింగ్ యార్డ్ పై హామీలు గుప్పించే నాయకులు తర్వాత క్రమంలో రాష్ట్రంలో మంత్రులుగా ముఖ్యమంత్రిగా ఎన్నికైనప్పటికీ వారి జీవితాలను మరింత దుర్భరంలోకి నెట్టే విధంగా ఇప్పటికే ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ కు అదనంగా 76 ఎకరాల స్థలాన్ని కేటాయించడం నీచమైన చర్య అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు....సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా వెల్లడించిన డంపింగ్ యార్డు విస్తరణ ఉత్తర్వులకు వ్యతిరేకంగా స్థానికులతో కలిసి ఆయన రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసిన సందర్భంగా నేటి సిఎం రేవంత్ రెడ్డి గ్రేటర్ హైదారాబాద్ నుండి వస్తున్న చెత్తను ఎక్కడికక్కడ డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకొని డంపింగ్ యార్డును ఇక్కడ నుండి తరలిస్తామని హామీ ఇచ్చి ఎంపిగా గెలిచి ఆ పదవి ద్వారానే తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎన్నికైన కనీస కృతజ్ఞత లేకుండా నేడు ఆ డంపింగ్ యార్డును మరింత విస్తరించేందుకు రాంకి వంటి కార్పోరేట్ సంస్థ ముందు సాగిల పడడం ఇక్కడి ప్రజల గుండెల మీద కుంపటి రాజేసినట్టే అని ఆయన తీవ్ర స్థాయిలో విచారం వ్యక్తం చేశారు, జవహర్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజల జల వాయు కాలుష్యాల వల్ల మానవ అస్తిపంజరాలుగా మారుతున్న ప్రజల ఉసురు ఈ ప్రభుత్వాలకు తగులుతుందని హెచ్చరించారు, ఒకవైపు రాష్ట్రంలో ప్రజల దృష్టిని రైతుల అరకొర రుణమాఫీ నుండి దృష్టిని మరల్చేందుకు హైడ్రా పేరుతో చెరువుల పరిరక్షణ అంటూ ఇంకోవైపు ఇక్కడి గుండ్ల చెరువును మాత్రం కాలుష్య రాకాని రాంకీ సంస్థకు దార దత్తం చేయడం సిగ్గుమాలిన చర్య అని,ఈ ప్రాంత ప్రజల పక్షాన 2017లో బిజెపి పార్టీ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో డంపింగ్ యార్డు పై ఆర్డర్ తెచ్చినప్పటికీ దానిని తుంగలో తొక్కిన గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మల్లారెడ్డి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఈ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయడం కోసం చర్యలు చేపట్టడం మొదలు పెట్టాలని లేకుంటే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలో నిరసన కార్యక్రమాలు ద్వారా ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమని ఆయన వెల్లడించారు..

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ కూడలిలో ఆదివారం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడప రాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరా దన్నారు.వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించలన్నారు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, ఆటోలలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ లో మాట్లాడరాదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్ రెడ్డి, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బందులను గుర్తించి ప్రజలకు రిజిస్ట్రేషన్ విషయంలో సమస్యలు లేకుండా చూడాలి

- తెలంగాణ రాష్ట్ర దస్తావేజులేకరుల సంక్షేమ సంఘం

దేవరకద్ర ఆగస్టు 26 (నిజం న్యూస్): మున్సిపాలిటీ గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన పాత ఇండ్లు , ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర దస్తావేజులేకరుల సంక్షేమ సంఘం సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వంలో ఇండ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ నిమిత్తం జారీ చేసిన జీవోల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని జీవోలను ఎత్తేస్తామని ఎలాంటి ఏల్ఆర్ఎస్ బిఆర్ఎస్ లు ఉండవని ప్రకటించి అధికారంలోకి వచ్చక కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గత ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్లను సవరించి ప్రజలు ఇబ్బందులను గుర్తించి ప్రజలకు రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తామన్న సమస్యలను వెంటనే సరి చేయాలన్నరు. ఇట్టి జీవోల వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎప్పుడో తాతల కాలంలో కట్టిన ఇండ్లు ఇప్పుడు అన్నదమ్ముల భాగ పరిష్కారం చేసుకుంటే రిజిస్ట్రేషన్ కు రావాలంటే దానికి ఎలాంటి పాత లింకు డాక్యుమెంట్ కానీ ఇంటి పర్మిషన్ కానీ ఉండవన్నారు. ప్రస్తుతం ఉన్న జీవోల ప్రకారం కచ్చితంగా లింకు డాక్యుమెంటు లేదా ఇంటి పర్మిషన్ ప్రజలు సమర్పించాల్సి వస్తుందని.. అన్నదమ్ములు ఆస్తులు పంచుకున్న వారి వారి ఇండ్లను వాళ్ళు స్వాధీన పరచుకున్న అటువంటి ఆస్తులు రిజిస్ట్రేషన్ జరగడం లేదని గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నెంబరు గ్రామపంచాయతీలో అసెస్మెంట్ ఉంటుంది కావున అంతస్థలాన్ని మాత్రమే గ్రామ కార్యదర్శిలు ధ్రువీకరిస్తున్నారు. వారి ఇంటి ముందు గల స్థలం అలాగే ఇంటి పక్కన ఉన్న దొడ్డి స్థలం ఇలాంటివి గుర్తించకపోవడం వల్ల అట్టి రిజిస్ట్రేషన్లు కూడా జరగక ప్రజలు నానా తంటాలు పడుతున్నారని అన్నారు. దీనివల్ల ఉమ్మడి కుటుంబ ఆస్తులు పూర్వికులు సంపాదించిన ఆస్తులు అన్నదమ్ములు పంచుకోవడానికి కానీ అలాగే కూతుళ్లకు పెళ్లిలో ఇచ్చిన స్థలాలు రిజిస్ట్రేషన్ చేసే విషయంలో గానీ చాలా గొడవలు కుటుంబాల మధ్యన జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల కు సంబందించి కొన్ని ప్రత్యేక నియమ నిబంధనలు రూపొందించాయని.. సర్క్యులర్ 256 లేదా 257 ప్రకారం పార్ట్, నాన్ లే అవుట్, చెయ్యొద్దన్నారు. అదే విధంగా ఇంటి రిజిస్ట్రేషన్ కు 1. అనుమతి పత్రం 2. బ్లూ ప్రింట్, 3. యాజమాన్య పత్రం లు జత చేయాలనే నిబంధన పెట్టారు.ఉదా:– తల్లి తండ్రుల నుండి కొంత నివాస స్థలాలు/ ఇళ్లు, కొడుకు లేదా కూతురుకు వారసత్వం గా దానము చేయాలంటే నూతన నిభందనల ప్రకారం సగం ఆస్థి (పార్ట్) రిజిస్ట్రేషన్ చేయడం లేదు. దీని వల్ల ఆస్తి పంపకాల ఆగి పోతున్నాయి. ఇవి వ్యక్తిగత తగాదాలకు దారితీస్తుంది. అదే విధంగా కూతురు కు కట్నం ఇస్తే, అల్లుడు గొడవ చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పత్రాలు పట్టణ ప్రాంతాల్లో పొందాలంటే పాత వాటికి పేపర్లు వుండవు. కారణం అక్కడ ఆన్లైన్ వ్యవస్థ వుంటుంది కాబట్టి, కొత్త గా ఇల్లు నిర్మిస్తేనే అనుమతి ఇస్తారు, ఇందుకు లక్షల్లో ఖర్చు అవుతుంది. ఈ నిబంధన ప్రకారం 10 సం రాల క్రితం గ్రామీణ ప్రాంతాలలో ఈ పత్రాల గురించి ఎవరికీ తెలియదు. 90% ఎవ్వరూ తీసుకోలేదు. .... ఇలాంటి కఠిన నిబంధనల కారణం గా అన్ని చోట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ స్తబ్దుగా ఉండిపోయింది. ఇది రాష్ట్ర వ్యాప్తం గా వున్న సమస్య. ప్రభుత్వం , రిజిస్ట్రేషన్ల శాఖ కు గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో ఉన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు, పైన పేర్కొన్న 3 నిభందనలు కు సంబందించి సరళీకరణ విధానాలు తేవాలన్నారు. షేక్ జహంగీర్, బండారు కుమారస్వామి, ఆదిల్,ఉండే కోటి శ్రీకాంత్ సందా రమేష్, బత్తిని మధుసూదన్ రెడ్డి, చిలక లక్ష్మీనారాయణ, ఎన్ సురేష్, భాను యాదవ్, కళ్యాణ్, మహేందర్, గణేష్, ఉందికోటిమహేష్ సందీప్, శ్రీకాంత్ నందిమల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి ఉద్యోగం నుండి తొలగించాలి

- ఆత్మకూరు మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన
- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

వనపర్తి బ్యూరో 26 ఆగస్టు (నిజం న్యూస్) : దళితుల పెళ్లిని అడ్డుకొని అవమాన పరిచిన పూజారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ముదుమల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలో పూజారిగా పనిచేస్తున్న బ్రాహ్మణ కులానికి చెందిన చక్రపాణి అనే వ్యక్తి ఈ నెల 18 వ తారీఖున ముదుమల్ గ్రామంలోని దళిత యువజంట ఓబులేష్ మరియు అంబిక వివాహాన్ని ముదుమల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠం లోపల జరగనివ్వకుండా మఠం బయటే చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ దళిత యువజంటను అవమాన పరచడం జరిగిందని, స్వయానా అతను ఒక ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అగ్రకులా అహంకారంతో పూజారి చక్రపాణి ఆ దళిత యువజంట పెళ్లిని గుడిలో జరగనివ్వకుండా ఇలా ఆదేశించిన పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము.అరెస్టు చేయలేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో %వీ్రా% మండల అధ్యక్షుడు దండు శ్రీనివాస్, %వీ్రా% మండల ఉపాధ్యక్షులు కృష్ణా మాదిగ,, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోంబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజ్జపాగ మాసన్న, దేవరపల్లి కురుమన్నహమాలి సంఘం అధ్యక్షుడు రాజు నెల్వీడి అంజి, హెూటల్ పరమేష్, శేఖర్, హమాలీ కుర్మన్న, రిక్షా కూర్మన్న, ప్రకాష్, దశరథ,జూరాల మధు, మోట్లంపల్లి శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది. నుండి తొలగించాలి

మంత్రి జూపల్లితో వనపర్తి పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై చర్చించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

- సచివాలయంలోని మంత్రి ఛాంబర్లో ప్రత్యేక సమావేశం

వనపర్తి బ్యూరో 26 ఆగస్టు (నిజం న్యూస్) : ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో ప్రత్యేకంగా సమావేశమయ్యారుఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై వారు చర్చించుకున్నారు. అనంతరం ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా %ణజజదీ% చైర్మన్గా ఎన్నికైన విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో మంత్రిని కలిసి తన ఎన్నికలకు పూర్తిస్థాయిలో సహకరించినందుకు శాలువా, పుష్పగుచ్చంతో మంత్రిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.జిల్లాలోని సహకార సంఘాల బలోపేతానికి, రైతన్నలకు రుణ మంజూరి పట్ల తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు

వేషాధరణతో కృష్ణాష్టమి వేడుకలు

వనపర్తి బ్యూరో 26 ఆగస్టు (నిజం న్యూస్) : శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా... అంబేద్కర్ కాలనీకి చెందిన వంశీ కుమార్ మరియు తన మేనకోడలు నిహాన్యా లు శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భాన్ని పురస్కరించుకొని కృష్ణుడు వేషాధరణలో వంశీ కుమార్ మరియు రుక్మిణి వేషాదరణలో తన మేనకోడలు చిన్నారి నిహన్య లు వేషాధరణాలు ధరించి ఎంతో మంది సూపరుల ను ఆకర్షించారు. వీరికి వేషాదార అలంకరణ చేసిన వారు తెరాస నాయకులు పర్వతాలు పెద్ద కుమార్తె జై కావ్యశ్రీ వీరికి శ్రీకృష్ణుని మరియు సత్యభామల వేషధారణను అలంకరించారు.

శ్రీ మురళి కృష్ణ ఆలయంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్

రామగుండం ఆగస్టు 26, నిజం న్యూస్.శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని స్థానిక గోదావరిఖని మార్కండేయా కాలనీ లోని, శ్రీ మురళి కృష్ణ ఆలయంలో.. జరిగిన శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం స్వామి వారి పల్లకి సేవలో పాల్గొని స్వామీవారి పల్లకి మోయడం జరిగింది. అనంతరం జరిగిన ఉట్టి కార్యక్రమంలో పాల్గొని ఉట్టి కొట్టడం జరిగింది. కార్యక్రమ అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ ఆలయానికి ఏ అవసరం ఉన్న శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ద్రుష్టికి తీసుకు రావాలని,ఈ ఆలయ సేవలో తాము యల్లపుడు ఉంటామని చెప్పడం జరిగింది.

ఆపిల్ కిడ్స్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలలో...

గోదావరిఖని ఆపిల్ కిడ్స్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో .. ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజానీకానికి మరియు విద్యార్థులకు ఉపాధ్యాయులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఘనంగా మథర్ థెరిస్సా జయంతి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 26,(నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలో యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొని మథర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన, పట్టణ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ,కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ , కర్పూరపు గోపి , జన్ను మహేందర్ , బొడ్డు సుధాకర్ , లివింగ్ వాటర్ , సైమన్ పీటర్, జాన్ వెస్లీ , పౌల్, తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లోని విష జ్వరాలతో ప్రజలు సతమతం

- ప్రభుత్వ డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం వెంటనే అందించాలి.
- జ్వరాలతో బాధపడుతున్న ప్రజలకు మందులు ఇవ్వాలి.
- సిపిఎం కురవి మండల కార్యదర్శి మలేడి కోటయ్య.

కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 26:కురవి ఉమ్మడి మండల కేంద్రం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు మరియు అన్ని తండాలకు ప్రభుత్వ డాక్టర్లు విష జ్వరంల బారిన పడిన సతమతం అవుతున్నారన్నారు..మండలలోని జ్వరాలతో బాధపడుతున్న ప్రజలందరినీ పరీక్షలు నిర్వహించి సిబ్బంది ద్వారా మందుల కిట్లు అందజేయాలని సిపిఎం కురవి మండల కార్యదర్శి మలేడి కోటయ్య ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.,కురవి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.... గ్రామ గ్రామాల్లోని జ్వరంలతో బాధపడుతున్న ప్రజలకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరైన మందులు కిట్లు పంపిణీ అందించే విధంగా ప్రభుత్వ డాక్టర్లు తోడ్పడాలన్నారు.,లేనియెడలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,పేదవాళ్లు కనీసం వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఏ ఒక్కరూ జ్వరం ద్వారా చనిపోయినట్లయితే దానికి ప్రభుత్వ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.మండలంలోని ప్రజలందరూ చాలా ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారని వైద్యం చేయించుకోలేని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి డాక్టర్లు వారి సిబ్బంది ద్వారా మందులు సప్లై చేయాలని కోరారు.ప్రైవేటు హాస్పిటల్లో వేల రూపాయలు లక్షల్లో బాధితుల వద్ద వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు.కాబట్టి ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న డాక్టర్స్ జ్వర బాధితులకు అవగాహన కల్పించాలి వారికి నమ్మకం కలిగించే విధంగా కౌన్సిలింగ్ లు ఇచ్చి పరీక్షలు చేయాలి మందులు ఇవ్వాలని కోరారు.

రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

రామగుండం ఆగస్టు 26, నిజం న్యూస్.సోమవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సి.ఏం. ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రామగుండం మరియు అంతర్గాం మండలం పాలకుర్తి మండలం సంబంధించిన, అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక సహాయం కింద సి.ఏం సహాయక నిధి చెక్కులను రూ 61, 70,000(అరవై ఒక్క లక్ష డెబ్బై వెలు) విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేసిన రామగుండం శాసనసభ్యులు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ..ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు రామగుండం 108 లబ్ధిదారులు, పాలకుర్తి మండలం 32 లబ్ధిదారులు,అంతర్గాం మండలం 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.రామగుండం మండలం మరియు అంతర్గం పాలకుర్తి మండలం చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులను సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి, రామగుండం రూ.45,00000) నలభై అయిదు లక్షలు పాలకుర్తి మండలం (8,76000 ఎనిమిది లక్షల డెబ్బై ఆరువేల మరియు అంతర్గాం మండలం (8,02,000)ఎనిమిది లక్షల రెండు వేలు)(విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండే.. దిశలో వెళ్తున్నారు.అని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందులో చూడాలి, అని అన్నారు.రామగుండం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి, ఇల్లు ఇస్తాం. ఎవరు కూడా అధైర్య పడదు. ధైర్యంగా ఉండండి అని ఎమ్మెల్యే అన్నారు.అలాగే గత బి.అర్.ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫి పెద్ద బోగస్ అని ఘాటుగా.. విమర్శించారు.పేదల పక్షాన కొట్లాడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులకు ఏకకాలంలో 2 లక్షల, రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. రానివాళ్ళు కూడా, అందుతుంది అని అన్నారు. 2014 సంవత్సరంలో ఏర్పాటైన బీఆర్ఎస్ గవర్నమెంట్ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని,టిఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో,రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల రూపంలో రైతుల రక్తాన్ని తాగారని అన్నారు. దేశంలో ఉన్న బిజెపి పార్టీ కూడా.. ఏ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేయలేదని, అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని అన్నారు.దాదాపు 31 వేల కోట్ల రూపాయలను రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు.త్వరలోనే నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పైఎఫ్ఐఆర్ బుక్ చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన మాటలు రవీందర్రావు వెనక్కి తీసుకోవాలి.
- ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పకపోతే రవీందర్రావు ఇంటి ముట్టడి, ధర్నా చేస్తాం.
- టౌన్ సిఐ దేవేందర్ కు రవీందర్ రావు పై ఫిర్యాదు చేసిన టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు.
- ఘణపురపు అంజయ్య అర్బన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్యఆధ్వర్యంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తక్కేలపల్లి రవీందర్ రావు పై కేసు బుక్ చేయాలని సోమవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్ బయట మీడియా ముందు అంజయ్య మాట్లాడుతూ,కండ బలిసి కొట్టుకుంటున్న తక్కెలపల్లి రవీందర్ రావు సీఎం పై మాట్లాడినటువంటి, మాటలకు విత్ రికార్డుతో మేము మహబూబాబాద్ టౌన్ సిఐ కి ఇవ్వడం జరిగింది. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రవీందర్ రావు పై కఠిన చర్యలు తీసుకొని కేసు బుక్ చేసి రవీందర్ రావు అన్నటువంటి మాటలు వెనుకకు తీసుకొని ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలి. లేకుంటే రవీందర్ రావు ఇంటి ముట్టి, పెద్ద ధర్నా చేస్తాం అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.టిపిసిసి సభ్యులు దస్రు నాయక్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్, పిండ్రాల రాందాసు, కిషన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామ్ శేట్టి వీరేందర్,డీసీసీ అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు,నాయకులు, గుంజే హన్మంతు, సింగం మనోహర్, వరప్రసాద్, ఆవుల సతీష్, ఫయాజ్, పిల్లి కృష్ణ, మహమూద్, సంతోష్, రాము, అమాజాధ్, తోట వెంకన్న, భాస్కర్,పి వెంకన్న, ఎం, సురేష్, ఎస్, అజయ్, గాంధీ మందటి శ్రీను, నిమ్మల సుదర్శన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు..

ఆలయాని మీరు అభివృద్ధి చేయరు...చేసే దాతలను చేయనీయరు...

- ధ్వజ స్తంభ పునః ప్రతిష్టను వాయిదా వేయడం సరి కాదు.
- శ్రీమతి గుండెబోయిన నాగమణి.మహిళ మోర్చ అధ్యక్షురాలు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం గార్ల మండల పరిధిలోని మర్రి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధ్వజ స్తంభ పునః ప్రతిష్ట ఉత్సవ కార్యక్రమం నిలుపుదల చేసిన సందర్భంగా సోమవారంమహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు శ్రీమతి గుండెబోయిన నాగమణి, మండల బిజెపి నాయకులు ఆలయాన్ని సందర్శించి వివరాలు తెలుసుకోని మాట్లడటం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఇప్పటి వరకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే లు ఎవ్వరు కూడా వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిని పట్టించుకున్న దాఖలాలు లేవు.కాని ఒక ఎన్నారై గత సంవత్సరం ఆలయ అభివృద్ధికి 1 కోటి 5 లక్షలు విరాళంగా ఇవ్వటం జరిగింది.వారు ఇచ్చిన నిధులతో ఆలయాని అభివృద్ధి చేయుచున్న తరుణంలో గత రెండు నెలల క్రితం భారి వర్షాలకు పురాతన ధ్వజ స్తంభం పడిపోవడం జరిగింది.అట్టి ధ్వజ స్తంభ పునః ప్రతిష్టకు కూడా అదే ఎన్నారై10 లక్షల రూ.లను విరాళంగా ఇచ్చారు. ఆలయ కమిటి గ్రామ పెద్దలు, పూజారులు అందరు కలిసి ధ్వజ స్థంభ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈ నెల 28 వ తేదీగా గత వారం రోజుల క్రితం నిర్ణయించి దానికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరుగుతన్నది .ఈ తరుణంలోఇల్లందు నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే నాకు చెప్పలేదు అనే ఒకే ఒక్క కారణంతో ఇట్టి కార్యక్రమాని వాయిదా వేయడం జరిగింది.ఒక వేళ ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కి సమాచారం ఇవ్వకుంటే కార్యక్రమం అయిపోయిన తదుపరి ఆలయ కమిటిపైన చర్యలు తీసుకోవచ్చు. కమిటీని మార్చుకో వచ్చు . కాని అలా చేయకుండా ధ్వజ స్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని వాయిదా వేయడం అనేది హేమైన చర్య.ఇప్పుడు ధ్వజ స్తంభం పునః ప్రతిష్ట చేయకుంటే మరో 3 నెలల వరకు ముహుర్తాలు లేవు అని పూజారులు చేపట్టటం జరిగింది.అంటే రెండు నెలలో ఆలయంలో జరగబోయే బ్రహ్మోత్సవాలు చేయటం కూడా అసాధ్యం. 500 సం,ల నుండి ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుపోకోవటం ఆనవాయితి.ఈ రోజు ఆలయ కమిటి సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే అంతర్గత విభేదాల వల్లన ఈ ధ్వజ స్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని వాయిదా వేయడం అనేది సరైనది కాదు . వెంటనే స్థానిక ఎమ్మెల్యే పునరాలోచన చేసి ఈ దైవ కార్యక్రమాని ఈ నెల 28వ తేదిన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీను ,గార్ల మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ దేవా, బుచ్చిబాబు, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు మల్సూర్,శేఖర్,ఆజ్మీర రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన జిల్లా సీనియర్ నాయకుడు ఇమామ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్) తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్లో మర్యాదపూర్వకంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమామ్ కలిసారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పార్టీ సభ్యత్వ నమోదు కోసం క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కోసం పెట్టిన పార్టీ అని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇప్పటికీ కార్యకర్తలు గ్రామాల్లో నిలబడి ఉన్నారని, పార్టీ నాయకత్వం పరిధిలో నమ్మకం కలిగించాలని, ప్రజలలో విశ్వాసం కలిగించాలని, పార్టీకి గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఇమామ్ కు సూచించారు.

ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

కురవి, నిజంచెపుతాం,ఆగస్టు,26:కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలికలు ఆశ్రమ పాఠశాలలోని శ్రీ కృష్ణుడు వారి సతీమణులు యశోద,రుక్మిణి,గోపికలు వేషధారణ ధరించి ఆటపాటలతో అలరించారని కురవి హెచ్,డబ్ల్యూ,ఓ,బి.పద్మ తెలిపారు.కృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని గిరిజన పాఠశాల విద్యార్థినిలు శ్రీకృష్ణుని అవతారం రూపాంతరంలో వివిధ దేవుని రూపాంతర పాత్రలో పరకాయ ప్రవేశం చేసి శ్రీకృష్ణుడు మళ్లీ పుట్టాడని పాత్రాభినయం చేశారని ఆమె తెలిపారు.స్థానిక ప్రజానీకానికి మరియు విద్యార్థులకు,ఉపాధ్యాయులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురవి హెచ్,డబ్ల్యూ,ఓ,బి.పద్మ పాఠశాల పి.డి.అనిల్ కుమార్,ఏఎన్ఎం.బి. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చాలీచాలని మెతుకులతో విద్యార్థినిల బతుకులు

- కేజీబీవీ హాస్టల్లో మెస్ బిల్లులు పెంచాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కో- కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్) తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం నిధులు పెంచాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కో - కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు.సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలో వివిధ హాస్టల్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించడంజరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని, హాస్టల్,పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పిల్లలకు ఓ పూటభోజనంఅందుతున్నదని, వారికి కొంతమేర పౌష్టికాహారం అందుతున్నదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకానికి ఇచ్చే నిధులను ఏటా తగ్గిస్తున్నాయనివిమర్శించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు, విద్యార్థులు జీవించే హక్కును హరిస్తున్నదని విమర్శించారు. ఔట్సోర్సింగ్ లో కొనసాగుతున్న టీచర్లను రెగ్యులర్ చేయాలని, పిల్లలకి షో బిల్లులు బిడ్డలని ప్రభుత్వం సకాలంలో అందియాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మానస, ప్రవళిక, సుష్మ, రవళి తదితరులు పాల్గొన్నారు.

రైతులను రెచ్చగొడితే ఊరుకునేది లేదు

- అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.
- డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుగులోత్ నవీన్.
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

కురవి,నిజంచెపుతాం,ఆగస్టు,26అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుగులోత్ నవీన్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొట్టమొదటిసారిగా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదే అని కొనియాడారు.కొన్ని అనివార్య కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడద్దని రుణమాఫీకి అర్హులైన రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో అభివృద్ధి కంటే రాష్ట్రానికి అప్పులు కుప్పగా చేశారని ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యడం కోసమే రైతులను రెచ్చగొడుతుందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలకే రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిది ఎన్నికల ముందు ఓరుగల్లులో జరిగిన రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ప్రకటించిన హామీలను నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో అభివృద్ధి చేయక పాయె లక్షల కోట్లు అప్పులను కుప్పలుగా పెట్టి తెలంగాణ ప్రజలను రైతులను ఆగమాగం చేసిందని,ధరణి పేరుతో ముప్పు తిప్పలు రైతులను పెట్టిరని మండిపడ్డారు.తెలంగాణ రైతుల పక్షంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేతలు బురద చల్లి రైతులను రెచ్చగొడితే ఊరుకునేది లేదని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ హెచ్చరించారు.

మున్సిపల్ విడుదల చేసిన డ్రింకింగ్ వాటర్‌లో చేప పిల్లలు

- అపరిశుభ్రత నీటితో టైఫాయిడ్ వాంతులు విరోచనాలు

- తొర్రూరు టీఎల్ఎఫ్ మాజీ అధ్యక్షురాలు బందు విజయ

తొర్రూర్ ఆగస్టు 26(నిజం న్యూస్) తొర్రూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజలకు మంచినీటిని (డ్రింకింగ్ వాటర్) రోజు విడిచి రోజు అందిస్తున్న తరుణములో సోమవారం ఏడవ వార్డులో డ్రింకింగ్ వాటర్ వస్తున్న సందర్భంగా మంచినీటి కుళాయిల వద్ద నీళ్లు ను మహిళలు పట్టుకుంటుండగా చేప పిల్లలు ,మరియు చెత్తాచెదారంతో కూడిన నీళ్లు రావడం జరిగింది. వాటిని చూసిన మహిళలు ఈ నీటిని తాగితే అనారోగ్యాలకు గురి అవుతామని నీటిని పట్టుకోకుండా వదిలేశారు. ఆడ్రింకింగ్ వాటర్ ను పట్టుకోవడానికి వచ్చిన టిఎల్ఎఫ్ మాజీ అధ్యక్షురాలు బందు విజయ చూసిన అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ నుంచి ఇలాంటి చెత్త చెదారం ,చేప పిల్లలు రావడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఈ నీరు తాగిన వారు అనారోగ్య పాలవుతారని అన్నారు. మున్సిపల్ పట్టణంలో ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరచకుండా, వాటిలో బ్లీచింగ్ పౌడర్ వేయకుండా ప్రజలకు నీళ్లు అందిస్తున్నారని అని ఆమె అడిగారు. అసలు నీళ్లు మిషన్ భగీరథ నీళ్ల లేక బావుల నుండి వచ్చే నీళ్లా అని, వాటిని నేరుగా ప్రజలకు చేర వేస్తున్నారా? లేకపోతే ట్యాంకు అదే రీతిగా పంపి, వాటిని శుభ్రపరచకుండా యధావిధిగా డ్రింకింగ్ వాటర్ గా ప్రజలకు అందిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ఇటీవల తోరూర్ పట్టణంలో డెంగ్యూతో ఇద్దరు చనిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, జ్వరాలు తదితర జబ్బులకు ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆమె అన్నారు. దీనికి తోడు మున్సిపల్ పట్టణములో అపరిశుభ్రమైన డ్రింకింగ్ వాటర్ అందిస్తున్నారని ,వాటిని త్రాగిన వారు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. కలుషితమైన నీరు త్రాగడం వల్ల వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్, హెపటైట్స్ బి తదితరు జబ్బులకు దారితీస్తాయని ఆమె అన్నారు. ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ పట్టణ అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ,పగిలిపోయిన పైపులను సరిచేసి, మురికి నీరు వాటర్ పైపులలో రాకుండా చర్యలు తీసుకొని,వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచి, స్వచ్ఛమైన నీరును ప్రజలకు అందించాలని ఆమె కోరారు.

ఒంగోలు నుండి లీడ్ లైబ్రరీ వరకు లిటరరీ జర్నీ ఎంతో స్ఫూర్తినిచ్చింది

- జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు26(నిజం)ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఒంగోలు నుండి లీడ్ గ్రంథాలయం వరకు నిర్వహించిన ఈ సాహిత్య యాత్ర ఎంతో స్ఫూర్తినిచ్చిందని జానుడి లిటరరీ సంస్థ డైరెక్టర్స్ ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ నూకతోటి రవికుమార్, మల్లవరపు ప్రభాకర్ రావు, అజయ్, రెడ్డప్ప అన్నారు. ఒంగోలు కేంద్రంగా జానుడి లిటరరీ సెంటర్ ను నిర్వహిస్తున్నట్లు, లీడ్ గ్రంథాలయం నుండి తాము ఎంతో స్ఫూర్తిని పొంది లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించాలనే లక్ష్యంతో 400 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వచ్చినట్లు వారు తెలిపారు . తన సొంత ఇంటిని పిల్లల కోసం, పుస్తకాల కోసం కేటాయించి నిస్వార్థంగా సేవ చేస్తున్న రవికుమార్ దంపతులు రెండు రాష్ట్రాల్లో ఎందరికో స్ఫూర్తి అని వారు అన్నారు. భవిష్యత్తులో జానుడి మరియు లీడ్ లైబ్రరీ సంయుక్తంగా రెండు రాష్ట్రాల్లో విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

తొర్రుర్ అర్బన్ మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా దుకుంట్ల విజయ శ్రీనివాస్

తొర్రూర్ ఆగస్ట్ 26(నిజం న్యూస్)తొర్రుర్ అర్బన్ మున్సిపల్. మహిళా మోర్చా అధ్యక్షురాలు గా. నాకు అవకాశం కల్పించిన బీజేపీ తొర్రుర్ అర్బన్ అధ్యక్షులు అలిసేరి రవిబాబు కి నా నియమానికి సంహకరించిన మానుకోట జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు వై .వెంకటేశ్వర్లు కి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి కి జిల్లా కార్యదర్శి తొర్రుర్ మున్సిపల్ కౌన్సిలర్ కొలువుల శంకర్ కి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్ కి తొర్రుర్ రూరల్ అధ్యక్షులు కస్తూరి పులెందర్ కి తొర్రుర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవీందర్ గారికి కృతజ్ఞతలు బీజేపీ పార్టీని పటిష్టపరిచేందుకు మహిళ మోర్చా ను బలోపేతం చేసేందుకు కృషి చేసి పార్టీ ఇచ్చే కార్యక్రమంలో మహిళలు పాల్గొనేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

డఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- పాఠశాల డైరెక్టర్ వేముల నరేందర్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 26(నిజం న్యూస్)హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. అలాంటి కృష్ణాష్టమిని నర్సంపేట పట్టణం లో ఉన్న డఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా జరుపుకున్నారు. బాల బాలికలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో సందడి చేశారు.

పొంగులేటి చొరవతో ధ్వజస్తంభం సజావుగానే కార్యక్రమాలు

గార్ల, ఆగస్టు 26, నిజం న్యూస్:-మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి, మర్రిగూడెం వేట వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభం విషయంలో, వారి చొరవతో,అమెరికా నుండి ఎన్నో ప్రయాసాల ఓర్చి గుడి విషయంలో చెప్పలేనంత అభివృద్ధికి పాటుబడ్డ, సురేందర్ రెడ్డి గారి,బంధువులైన పులి గోపాల్ రెడ్డి, శ్రీమతి పులి ప్రమీల రెడ్డి, ఆగస్టు 26 న రాష్ట్ర మంత్రివర్యులైన పొంగులేటి శ్రీనివాస రెడ్డిని సంప్రదించగా, విషయాలు తెలుసుకొని, సంబంధిత ఎండోమెంట్ అధికారులు, మరియు స్థానిక ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో సంప్రదించి విషయాలు తెలుసుకుని ఏదేమైనా ప్రస్తుతం గార్ల శివారు మర్రిగూడెంలోని వేట వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభ కార్యక్రమాలు సజావుగా నడపాలని సమస్యలుంటే తదుపరి పరిష్కారం చేసుకోవాలని,తెలియపరచి ధ్వజస్తంభ కార్యక్రమాలు నడిపించుకోవాలని నడిచేటట్లు చేసుకోవాలని, భక్తుల మనోభావాలు ఇబ్బందుల గురి చేయవద్దని,నిర్ణయించుకున్నట్లు మంత్రిగారిని కలిసిన వారు తెలిపారు.వీరి వెంట పుల్లూరు వెంకట్ రెడ్డి, జరుపుల భీముడు, గుండా వెంకటరెడ్డి, భానోత్ అర్జున, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...

చర్ల ఆగస్టు 26 (నిజం న్యూస్) పల్లెల్లో పట్టణాల్లో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కుదునూరు శ్రీకృష్ణ మందిరం. తేగడ. ఆంజనేయపురం గుంపెనగుడెం చర్లలోని గొల్ల కట్ట లో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు ఉట్టుకొట్టే కార్యక్రమంలో ఒకరిని మించి ఒకరు పోటీపడ్డారు. శ్రీకృష్ణుని గోపికల చిన్నారుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు రిజర్వేషన్ కల్పించాలి

భద్రాచలం ఆగస్టు 26 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మణుగూరు మండలం కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గల చాకలి ఐలమ్మ నగర్ లో రాపర్తి శ్రీహరి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశంజరిగిందిఈకార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెంజిల్లాసంఘం జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు ముదిగొండరాంబాబు చిటికెన ముసలయ్య పాల్గొని మాట్లాడుతూ మణుగూరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందినఈ ప్రాంత రజకులు మాత్రం ఉద్యోగ విషయాల్లో వెనుకబడి ఉన్నారు. ఏరోజుకారోజు చేతివృత్తులుచేసుకోవడం ల్లవిద్యాపరంగాఆర్థికపరంగా,వెనుకబడిఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించినప్పుడు ప్రతి రజక సొసైటీకి 30 లక్షలు ఇస్తానని వాగ్దానం చేశారువాటి నిధులు వెంటనే విడుదల చేయాలని,రజకులకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.మణుగూరు ప్రాంతంలో మేకనైసేడ్.లాండ్రీ పరిశ్రమను నెలకొల్పాలని సుదీర్ఘ ప్రాంతాల నుంచి బట్టలు మోసుకురాటం వలన ఇక్కడ రజకులకు అనేక రకాల సమస్యలు వస్తున్నాయనిప్రభుత్వంవారికి మోపెడు వాహనాలుఉచితంగా.ఇవ్వాలనిప్రభుత్వం తక్షణమే ఎటువంటి షరతులు లేని ఇందిరమ్మ ఇళ్ళను శాంక్షన్ చేయాలని50 సంవత్సరాలు నిండిన రజకులకు పెన్షన్ ఇవ్వాలనిరజకులపై దాడులు జరగకుండా ఉండటానికి ఎస్సీ ఎస్టీ చట్టం వలె రజకులకు రక్షణ చట్టం కల్పించాలనిస్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గీకరణ జరిపి రజకులకురిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ నెలలో ఐలమ్మ వర్ధంతి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో నరహరి నరేష్ వీరభద్రం సీతారాములు మొదలగువారు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

భద్రాచలం ఆగస్టు 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర వేదికగా స్థానిక కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో సీఎం సహాయనిధి క్రింద విడుదలైనటువంటి సుమారు రూ14 లక్షలను సంబధిత లబ్ధిదారులకు అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజానాయకులుపాయం వెంకటేశ్వర్లుఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు,మహిళానాయకురాళ్లు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎస్.యు.ఐఎన్.టి.యు.సిప్రతినిధులు,ఎస్.సి.ఎస్.టి.బి సి.మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు,సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అరచేతిలో నేస్తం... మితిమీరితే అనర్థం..

భద్రాచలం ఆగస్టు 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సెల్ అతిగా వాడడంతో శారీరక,మానసికసమస్యలుసామాజిక మాధ్యమాల వలలో విలవిల సగటున ప్రతిఒక్కరు రోజుకు 70 సార్లు ఫోన్ చూస్తున్నారు.అతిగాఫోన్ చూడడం వల్ల 20శాతం మంది కెరీర్‌లో వెనకబడుతున్నారుఈనాడు,హైదరాబాద్ఈతరం ఆధునిక సాంకేతికతకు కేరాఫ్ చిరునామా స్మార్ట్‌ఫోన్.ఆన్‌లైన్ తరగతులతో ఒక్కో కుటుంబంలో సెల్‌ఫోన్ల వినియోగం పెరిగింది. సరైన మార్గంలో వాడిన వారికి ఆసరా అవుతుంది.అతిగావినియోగిస్తే.వ్యక్తిగతంగా.వృత్తిగతంగా అసమర్థులుగాచేస్తోందనిమనస్తత్వనిపుణులు.హెచ్చరిస్తున్నార ు.శారీరక,మానసిక సమస్యలతో వచ్చిన వారిని ప్రశ్నించినపుడుఏదోరూపంలోమొబైల్.వినియోగంతోసంబం ధం ఉన్నట్టు వైద్యపరీక్షల్లో గుర్తిస్తున్నారు.అకస్మాత్తుగా ప్రవర్తనలో లోపం గుర్తిస్తే తప్పకుండా ఫోన్‌లో మునిగినట్లేననివైద్యులుచెబుతున్నారు.శారీరక ఇబ్బందులుస్క్రీన్ సమయం పెరగడంతో శారీరక శ్రమ తగ్గి అధికబరువుఊబకాయంతో జీవనశైలివ్యాధులురాత్రిళ్లు ఎక్కువ సమయం మేల్కొనడంతో నిద్రలేమి వినికిడిన మన్యలు.కళ్లుపొడిబారటం,తలనొప్పి, పార్శ్వపునొప్పి, దృష్టిలోపం.రోజూ 6గంటలకు పైగా వాడితే చిటికెన వేలు నొప్పి స్మార్ట్‌ఫోన్ పింక్‌బైక్ నడుపుతూ మెడ ఒక వైపు వంచి ఫోన్ మాట్లాడటంతో మెడనొప్పి ఎక్కువసేపు మాట్లాడేందుకు ఒకే చేతిని ఉపయోగించటంతో మోచేతినొప్పి సెల్‌ఫోన్ ఎల్పోరోజూ రెండు గంటలు స్క్రీన్ బ్రేక్ ఇచ్చేద్దాం.డాక్టర్ గీత చల్లా, మనస్తత్వ విశ్లేషకులురోజులో కొంత సమయం స్క్రీన్‌కు బ్రేక్ ఇచ్చేద్దాం. రోజూ 2 గంటలు ఫోన్ ముట్టకుండా విరామం ఇవ్వండి.పిల్లలకు మెదడుకు పదనుపెట్టేలా ఆటలు, పజిల్స్ ఇవ్వొచ్చు. సామాజిక మాధ్యమాలు, ఇతర అంశాలు చూసేందుకు నిర్దేశిత సమయాన్ని కేటాయించుకోవాలి.కంటిపై ఒత్తిడి తగ్గించండిడాక్టర్ దివ్యనటరాజన్, ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి విద్యార్థులుస్క్రీన్.ఉపయోగించేటపుడు పెద్దవాటిని ఎంపిక చేసుకోవాలి.మెడ, వెన్నుపై ఒత్తిడి పడకుండా సరైన భంగిమలో కూర్చొని చదవాలి. స్క్రీన్ ప్రొటెక్టర్లుఉపయోగించాలి.కళ్లుపొడిబారకుండా ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరంలో ఉన్నవాటిని చూస్తూ కంటి కండరాలను కదపాలి.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

గూడూరు ప్రతినిధి ఆగస్టు 26 నిజం చెబుతాం గూడూరు మండలం లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోధన పెళ్లి లక్ష్మణరావు పాల్గొనడం జరిగినది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భారత దేశంలోనే అత్యధిక రాజకీయ పార్టీ.సభ్యత్వం కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని. సెప్టెంబర్ ఒకటవ తేదీ నాడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు అదేవిధంగా సెప్టెంబర్ మూడవ తేదీ నాడు మన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు..గూడూరు మండలంలో కూడా అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు సూచించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో. మానుకోట జిల్లా కార్యవర్గ సభ్యులు చుక్కల నరేష్. గూడూరు మండల ప్రధాన కార్యదర్శి కోరే అనిల్ ముత్యం సురేష్. మెరుగు మల్లయ్య పడాల నాగరాజు సిహెచ్ శ్రీశైలం సిహెచ్ నరేష్. మరియు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు పాల్గొనడం జరిగినది.

గోదావరిఖని యాదవ సంఘం ఆధ్వర్యంలో.. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రామగుండం ఆగస్టు 26, నిజం న్యూస్. గోదావరిఖని యాదవ సంఘం ఆధ్వర్యంలో.. శ్రీ కృష్ణజన్మష్టామి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు. ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని, కోరుకున్నామని తెలిపారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు. కార్యక్రమంలో యాదవ సంఘం కమిటీ సభ్యులు,యాదవులు, కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణిలో వినతి పత్రం

భద్రాచలం ఆగస్టు 26 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ రాజారావుకి మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో స్థానిక ప్రజలు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ, నాలుగవ వార్డు పరిధిలో కాలేజీ గ్రౌండ్ వెనుక రామచంద్ర కాలనీలో ఉన్న స్తంభాలకు స్ట్రీట్ లైట్ వైరు వేయాలని, అదేవిధంగా ఆర్ రాముడు ఇంటిముందు రెండు కొత్త స్తంభాలు, గొల్ల బజార్ నుండి ముత్యాలమ్మ తల్లి గుడికి వెళ్లే సందులో రెండు కరెంటు స్తంభాలు వేయాలని కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇటీవల వర్షాలు వరదల సమయంలో విద్యుత్ అధికారులు ఎంతో సమర్థవంతంగా పనిచేసే పట్టణంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కృషి చేశారని ఈ సందర్భంగా బండారు శరత్ బాబు విద్యుత్ అధికారులను అభినందించారు. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ కొన్ని సాంకేతిక సమస్యల వల్ల అందరికీ అందటం లేదని విద్యుత్ అధికారులు దృష్టి పెట్టి అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందేలాగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కే సమ్మయ్య, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, వై శ్రీనివాసరావు, రామకృష్ణ, కే శ్రీనివాసరావు, డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

బ్రిలియంట్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

భద్రాచలం ఆగస్టు 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల లో కిడ్స్ ప్లే స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని బ్రిలియంట్ఉపాధ్యాయులు ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా వేడుకలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు రాధా కృష్ణుల వేషధారణ ల తో చూపరులను ఎంతగానో అలరించారుఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి.ఎన్.ఆర్.అమ్మవారికి పూలమాలలు వేసి అనంతరం సాంప్రదాయ బద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజంలో నేటి కాలంలో విద్యార్థుల్లో దైవత్వాన్ని నింపడ%శీ% మన యొక్క బాధ్యత మన దేశ సంప్రదాయాలను పిల్లలకు గుర్తు చేసేందుకుఇలాంటి కార్యక్రమాలు వారిలో ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరిపై ఒకరి పోటీతో ఉట్టి కొట్టి అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి ఎన్ ఆర్ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

10కార్యకర్తను పరామర్శించిన మండల అధ్యక్షుడు: దుగ్గెంపూడి కృష్ణారెడ్డి

భద్రాచలం ఆగస్టు 26(నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సోమవారం బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆసుపత్రి సందర్శించారు అనారోగ్యంతో బాధపడుతూ.. ఆసుపత్రిలో చేరిన కాంగ్రెస్ కార్యకర్త గంట మల్లికార్జున భార్య మరియు కూతురు తీవ్ర వైరల్ ఫీవర్ తో బాధపడుతూచికిత్సపొందుతున్నారని తెలుసుకొని పరామర్శించారు అనంతరం హాస్పటల్ సూపర్డెంట్ ని కలిసి హాస్పటల్ యొక్క పరిస్థితులు హాస్పిటల్లో బెడ్లు కొరత ఉన్నదని ఒక బెడ్ పై ఇద్దరు పేషెంట్లను ఉంచి చికిత్స చేయాల్సి వస్తుందని పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారనితెలుసుకున్నారు. ఈ యొక్క విషయం మన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లదృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అదనపు బెడ్లు కొరకు 30 పడకల ఆసుపత్రి ప్రపోజల్ లో ఉందని త్వరగా దాని పనులు మొదలుపెట్టే పూర్తి అయ్యేవిధంగాఎమ్మెల్యేకోరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోము.రాజేష్ రెడ్డి,శంకర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సఖి జాతీయ మహిళా మండలి 815 కుటుంబాలకు సహాయం

- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

భద్రాచలం ఆగస్టు 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఖమ్మం సెంట్రల్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో సఖీజాతీయ మహిళా మండలినేషనలఫౌండర్అండ్.చైర్మన్.నరాలసత్యనారాయణమాట్లాడుతూ587 కుటుంబాలకు బియ్యము నిత్యవసర వస్తువులు అందజేశామని తెలియజేశారువిద్యాపరంగా 108 కుటుంబాలకు ఫీజులో రాయితీ కల్పించామని, కొంతమంది విద్యార్థులకు ఫీజు లేకుండానే వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగింది అనితెలియజేశారు. 8వృద్ధాశ్రమాలనుసందర్శించి 120 మంది వృద్ధులకు పండ్లు, పౌష్టికాహారంతో పాటు బెడ్ షీట్లు పంపిణీ చేశామని తెలియజేశారుభవిష్యత్తులో సేవా కార్యక్రమాలను ఒక ప్రణాళిక బద్ధంగా సెప్టెంబర్ ఒకటవ తారీఖు నుండి అందజేస్తామని తెలియజేశారుప్రతి నిరుపేద కుటుంబాన్ని సందర్శించి వారి వివరాలనుడైరీలోపొందుపరచుకొని వారికి అన్ని రకాల సహాయ సహకారాలు సఖీ జాతీయ మహిళా మండలి ద్వారా అందజేస్తామని నరాల సత్యనారాయణ తెలియజేశారుభవిష్యత్తులో ఖమ్మం జిల్లా,కొత్తగూడెం జిల్లాలో వృద్ధాశ్రమాలను, బాల బాలికల అనాధశరణాలయాలనునిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నామని, ప్రభుత్వ సహకారాన్ని కూడా కోరుతున్నామని నరాల సత్యనారాయణ తెలియజేశారు సఖీ జాతీయ మహిళా మండలి ద్వారా వృద్ధులకు ఒక నీడను పౌష్టికాహారాన్ని, మెడిసిన్ అందజేయాలని,అనాధ బాల బాలికలకు బ్యాగులు పుస్తకాలు మంచి వసతి ఏర్పాటు చేయాలని సఖీ జాతీయ మహిళా మండలి భావిస్తున్నట్లుగా,సఖీ జాతీయ మహిళా మండలి గొప్ప సంకల్పంగా నరాల సత్యనారాయణ తెలియజేశారు.

ఆపదలో ఆదుకున్న తోటి స్నేహితులు

కందుకూరు ఆగస్టు 26(నిజం చెపుతాం): ఆపద సమయంలో ఆదుకునేది బంధువులు కాదు చిన్ననాటి స్నేహితులే అని తోటి స్నేహితులు నిరూపించుకున్నారు. కందుకూరు మండలం కేంద్రానికి చెందిన ఆదిత్య శర్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2002-2003 సంవత్సరానికి చెందిన పదవ తరగతి స్నేహితులు ఆదిత్య శర్మ మృతదేహాన్ని చూసి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి స్నేహితుని కుటుంబాన్ని ఓదార్చి 16500/ రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్,రమేష్, మల్లేష్,ఆంజనేయులు, శివలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...

- వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు...



గండిపేట్, ఆగస్టు 26 (నిజం న్యూస్): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకొని నగరంలోని వివిధ దేవాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. అలాంటి కృష్ణాష్టమి వేడుకలను లంగర్ హౌస్, కార్వాన్, బండ్లగూడ తదితర ప్రాంతాల్లో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. సంఘం రామాలయంలో శ్రీ రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు చిన్ని కృష్ణునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం దేవాలయంలో భజన కీర్తనలు కొనసాగాయి. బాల బాలికలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో సందడి చేస్తూ, చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. వెన్నకుండలతో చిన్నారుల హడావుడి ముచ్చటగొలిపింది. సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణులు ఉట్టికొట్టే తీరు అందర్నీ అలరించింది. పిల్లనగ్రోవితో చిన్నారుల ఆటా, పాటలు అందరినీ అలరించాయి. శ్రీకృష్ణుడి భక్తి పాటలకు చిన్నారులు నృత్యాలు చేశారు. తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందజేయాలి

- ఐక్య ఉద్యమాలతో హక్కులను సాధించుకోవాలి.
- రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు

మహేశ్వరం, ఆగస్టు 26 నిజం, న్యూస్ ప్రతినిధి:రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందజేయాలని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు అన్నారు. సోమవారం తుక్కుగూడ కళాశ్రీ గార్డెన్ లో రేషన్ డీలర్ల విస్తృతస్థాయి సమావేశానికి రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు సంఘటితంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని ఆయన సూచించారు. రేషన్ డీలర్లలో తీవ్ర వర్గ పోరుతోని సంఘం ముందుకు సాగడం లేదని ఆయన తెలిపారు. అందరం కలిసి సమిష్టి కృషితో జిల్లా స్థాయిలో అన్ని ఎన్నికలను సజావుగా నిర్వహించే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. రేపటి నుండి అన్ని నియోజకవర్గాలలో జిల్లా కమిటీలు ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కలిసి వినతి పత్రాలను అందజేయాలని ఆయన సూచించారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రేషన్ డీలర్లకు గౌరవ వేతనాలు, 300 రూపాయల కమిషన్ ను ప్రకటించే విధంగా సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. అన్ని జిల్లాలలో జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే జిల్లా మంత్రికి సమస్యలను తీసుకపోయి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు సాధిక్ భాష, ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్ల హనుమండ్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ప్రచార కార్యదర్శి ధారావత్ మోహన్ నాయక్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, భానుచందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ సూర్య, కార్యవర్గ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో మహేశ్వరం నియోజకవర్గం

- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే చెరువుల ఆక్రమణ
- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 26 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గం సమస్యల సుడిగుండంలో ఉందని అది గత పాలకుల నిర్లక్ష్యమేనని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తుక్కుగూడలోని కేఎల్ఆర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన వారి నుండి వివిధ సమస్యలపై ఆయన వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కువ సమస్యలు భూకబ్జాలు, చెరువులు, కుంటల సమస్యలే ఉన్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే నేడు నియోజకవర్గ ప్రజలు అనుభవిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. మహేశ్వరం నియోజకవర్గంలో వరద ముంపు కాలనీలను ముంచెత్తిన గత టిఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లో త్వరలోనే హైడ్రా పర్యటించనున్నదని ఆయన తెలిపారు. హైడ్రా తోని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లను గుర్తించి చెరువులు, కుంటలను పరిరక్షిస్తామని ఆయన అన్నారు. అక్రమార్కులను రాజకీయాలకతీతంగా ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతానని ఆయన చెప్పారు.

సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన బిసి మహనీయుల జాతర

శేరిలింగంపల్లి, 26 ఆగష్టు (నిజాం చెపుతాం) :- పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జై బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..బీపీ మండల్ వారోత్సవంలో బీపీ మండల్ జయంతి ఉత్సవాలు జయంతి ఉత్సవాలు భాగంగా తేదీ 25 8 20 24 ఈరోజు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ఫంక్షన్ హాల్ లో బీసీ మహనీయుల జాతర ఉత్సవము సమావేశము జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర జై బి సి అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ అధ్యక్షులు , సూర్య ప్రకాష్ రత్నమాల బహుజన సిద్ధాంతకర్త ప్రస్తుత పాటలు వీరుడు రమేష్ అద్భుతంగా పాటలు పాడే మహబూబ్నగర్ ప్రసాద్ పెద్దలు ఎందరో పాల్గొని బహుజన జాతరను మరియు సమావేశాన్ని ఆటపాటలతో మాటల ద్వారా ధూమ్ దాముగా సాగించారు.స్వాగత ఉపన్యాసంలో ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో బీసీలకు రాజ్యాధికారం అత్యవసరం ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరినీ కలుపుకొని మన ఓటు మనకే అనే నినాదంతో అగ్రవర్ణాలను మెడలు వంచి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు గ్రామ గ్రామంలో బీసీ ధూంధాం కార్యక్రమాలు చేపట్టి బీసీలందరినీ ఏకం చేయడమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ వాళ్ళందరినీ ఐకమత్యంతో ఏకం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా అధికారం సాధించాలి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అడుక్కుంటే అధికారం రాదు బీసీలందరూ బహుజనులందరినీ కలుపుకొని అధికారం సాధించాలి మన ఓట్లు మనమే వేసుకోవాలి అగ్రవర్ణాలు మనకు రాజ్యాధికారం ఏనాటికి ఇవ్వరు హై టెక్నికల్ పొజిషన్లో మనల్ని విడదీసి వాళ్ళ అధికారం నిలబెట్టుకుంటూ వాళ్లే పరిపాలన చేస్తున్నారు రాజ్యాధికారమే ఏకైక టానిక్ పేదలు గిరిజనులు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీలందరూ పేదరికం అనుభవిస్తే అగ్రవర్ణాలు ధనస్వామ్యంతో ధనముతో ఓట్లు కొని నోట్లతో రాజ్యాధికారం నడిపిస్తున్నారు .ఈ విషయంలో బీసీలందరూ జాగ్రత్తగా ముందుకు వచ్చి ఉద్యమం పోరాటం చేసి ఉధృతంగా విప్లవం సృష్టిస్తే తప్ప మనకు రాజ్యాధికారం రాదు .గ్రామము నుండి తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ పట్టణం వరకు మనం విస్తరించి ఉద్యమం చేస్తే తప్పకుండా రాజ్యాధికారం మనం సాధించగలుగుతాం .ఇందులో భాగస్వామ్యం కావాలని బహు జనరాజ్యమే మనకు ముఖ్యమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాంచందర్ యాదవ్ పిలుపునిచ్చారు మరొక విషయం బీసీలందరూ ఏకతాటి పైకి వచ్చి మన ఓటు మనమే వేసుకుంటే ఆ రకంగా ముందుకెళ్లి జనాలను పోగు చేయాల్సిన అవసరం ఉంది గల్లీ నుండి ఢిల్లీ వరకు కూడాబి.సి.లఏకంకావాలసిన అవసరం ఉంది అని చెప్పడం జరిగింది అగ్రవర్ణాలు సామాజిక న్యాయం మనకు ఎట్టి పరిస్థితులు చేయరు పేదరికంలో మగ్గుతున్న మనల్ని ధనస్వామ్యం వాళ్లు ఓటుతో మనం వారిని ఓడించాలి. రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ అందరూ పనిచేయాలని రాజాధికార సాధన ఏకైక మార్గం అని ఉద్యమమే ఊపిరి అని తెలంగాణ రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ అందరికీ రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఇందులో ఈ సమావేశంలో గొర్ల మేకల కాపలదారుల అధ్యక్షులు మధు యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్మే సాయన్న ముదిరాజ్ సిరి లింగంపల్లి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ స్టూడెంట్స్ రింగ్ నుండి దీక్షిత్ ఏపీ రామయ్య యాదవ్ ఎర్ర సత్యం ఎర్ర సత్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాతీయ సంక్షేమ సంఘంపాల్గొని విజయవంతం చేశారు.

బిఆర్ఎస్ కార్యకర్తకు 10,000/- ఆర్థిక సాయం

కల్వకుర్తి మండలం ఆగస్ట్ 26 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం):- కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన ఉప్పల వెంకటేష్ అనుచరుడు ,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పెరుమాళ్ళ కృష్ణ (అల్లుడు కృష్ణ) బైక్ వెళుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి గాయాలు అయిన విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఉ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ వెంటనే ఫోన్ ద్వారా పెరుమాళ్ళ కృష్ణతో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అండగా ఉంటామని చెప్పి,తక్షణం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10,000/- (పదివేల రూపాయలను) ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రామకృష్ణ ,శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, గణేష్ ,పాండు ,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శ

కడ్తాల్ ఆగస్టు 26 (నిజం చెపుతాం): కడ్తాల్ మండలంలోని వంపుగూడ గ్రామానికి చెందిన పోతుగంటి భీమయ్య మృతి చెందాడు. విషయం కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భీమయ్య స్వగ్రామంలోని ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కర్రోళ్ళ స్వప్న భాస్కర్

నిజం న్యూస్ గోపాల్పేట గోపాల్ పేట్ మండల కేంద్రంలో రాం నగర్ కాలానికీ చెందినా ఎంగారిగల్ల గోకరయ్య అనారోగ్యంతో మరణించాడు ..ఈ విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ గారు మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం వారి భార్య మశమ్మకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కర్రోల బాలరాజు. ఏంగరిగల్ల బాలచేంద్రి. బాలస్వామి.కురుమయ్య. రాజశేఖర్. బాలు. తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మున్సిపాలిటీలో 11వ వార్డు సమస్యలకు నిలయం

- డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్న కుటుంబాలు
- ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లిన జేయం మిషేక్

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 26 (నిజం న్యూస్): కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి ఎద్దడి సమస్య పరిష్కరించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జేయం మిషేక్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మిషేక్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వార్డు అభివృద్ధికి నోచుకోలేదని సీసీ రోడ్లు డ్రైనేజీలు వంటివి నిర్మాణాలు చేయలేదని ముఖ్యంగ మంచినీళ్ళ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. వార్డులో అడగొలుగా పిచ్చిమొక్కలు పెరిగాయని తద్వారా దోమలు ఈగలు పెరిగిపోయి కొందరు డెంగ్యూ జ్వరాలకు గురై ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ..అవస్థలు పడుతునట్లు పేర్కొన్నారు. కావున కొత్తకోట 11వ వార్డు ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా.. కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జే యం మిషేకు , వార్డు సభ్యులు ఎన్ సుజ్ఞానం , జెసి రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ రావు నగర్ లో షాక్ సర్క్యూట్ తో దద్దమైన ఇల్లు, జి మాధురిని పరమార్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,(నిజం న్యూస్)ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ దేవీ నగర్ లో జి మాధురి ఇల్లు షాక్ సర్క్యూట్ వల్ల దగ్ధం అయిన విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి వెళ్లి వారిని పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మనెమ్మా మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, యస్ ఏ రహీమ్ , సత్తమ్మ, పడాల ఆనంద్, రాజీ రెడ్డి, జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవత్వం చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా

- అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తికి ఘన నివాళులు

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 26 నిజం న్యూస్): మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమైన మదర్ థెరిస్సా 114వ జయంతి సందర్భంగా మదర్ థెరిస్సా యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో యువకులు భరత్ కుమార్, రాజు, శివరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని భరత్ కుమార్, రాజు, శివరాములు మాట్లాడుతూ ఎందరో అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మాతృమూర్తి మదర్ థెరిస్సా అని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారికి వెతికి మరీ సాయమందించిన తల్లిగా.. తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసిన మహనియురాలుగా కొనియాడారు .మురికివాడల్లోని ప్రజల దయనీయ పరిస్థితిని చూసి ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి మానవ సేవకు శ్రీకారం చుట్టిందన్నారు. తన సేవా కార్యక్రమాలతో భారతీయులతో 'అమ్మ'అని పిలిపించుకున్న గొప్ప మహోన్నత వ్యక్తిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, రాజు, శివరాములు యువకులు తదితరులు పాల్గొన్నారు.